

# ప్రజాజ్యోతి

నల్లగొండ-సూర్యాపేట యాదాద్రి భువనగిరి

ఆదివారం । 26 । మే । 2024 పేజీలు: 10


## మిర్యాలగూడ మున్సిపాలిటీలో ముసలం..

# చైర్మన్ వర్సెస్ కమిషనర్?

కమిషనర్ గది లో సిసి కెమెరా ఏర్పాటు చేయించిన చైర్మన్.... తొలగించిన కమీషనర్ డ్యూటీలో దూకుడు పెంచిన కమీషనర్... నచ్చక చిన్న లోపాల్ని వైరల్ చేసే పనిలో కొందరు




5



## పోలింగ్ కేంద్రాల వారీగా మెటీరియల్ సిద్ధం

**ఎన్నికల నిర్వహణకు 340 మంది.**

**జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఎస్.వెంకట్రావు.**

సూర్యాపేట కలెక్టరేట్,మే 25(ప్రజాజ్యోతి):శాసన మండలి పట్టభద్రుల ఉప ఎన్నిక సమర్థవంతంగా నిర్వహించేందుకు మెటీరియల్ సంసిద్దంగా ఉంచినట్లు జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఎస్.వెంకట్రావు అన్నారు.శనివారం కలెక్టరేట్ పోలింగ్ మెటీరియల్,ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్,రిషప్షన్ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ సి.హెచ్.ప్రియాంకతో కలసి పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నిక కు 340 మంది సిబ్బందిని నియమించాని,16 రూట్ల వారీగా 71 కేంద్రాల్లో తేదీ.26.4.2024న పోలీస్ బందోబస్తు నడుమ వాహనాల్లో నియమించిన పోలింగ్ సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు చేరుకుంటారని తెలిపారు.నాలుగు నియోజక వర్గాల్లో లోని 71 కేంద్రాల్లో ఓటర్లు,ఎన్నికల సిబ్బందికి ఇబ్బందులు కలుగకుండా మౌలిక వసతులు కల్పించడం జరిగిందని తెలిపారు.ముఖ్యంగా 19 సమస్యాత్మక కేంద్రాల్లో గట్టి నిఘా ఉంచాని అన్ని చోట్లా వెబ్ కాస్టింగ్ నిర్వహిస్తున్నమని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జెడ్.పి సి.ఈ.ఓ అప్పారావు,డి.ఎస్.ఓ మోహన్ బాబు,ఆర్.డి.ఓ వేణు మాధవ్,తహసీల్దార్ శ్యామ్ సుందర్ రెడ్డి,ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాసరాజు,ఏ.ఓ సుదర్శన్ రెడ్డి,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికల పోలింగ్‌కు

# సర్వం సిద్ధం చేయాలి

**జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, వరంగల్- ఖమ్మం - నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉపఎన్నిక రిటర్నింగ్ అధికారి దాసరి హరి చందన**

**ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్న 12 జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఏర్పాట్లపై సమీక్ష**



నల్లగొండ మే 25(ప్రజాజ్యోతి): ప్రతినిధి : వరంగల్- ఖమ్మం -నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికల పోలింగ్ కు సర్వం సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, వరంగల్- ఖమ్మం - నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉపఎన్నిక రిటర్నింగ్ అధికారి దాసరి హరి చందన అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లపై శనివారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్ నుండి ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్న 12 జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఏర్పాట్లపై సమీక్షించారు. పోలింగ్ కేంద్రాలకు అవసరమైన మెటీరియల్ సరఫరా, బ్యాలెట్ బాక్సుల సీలింగ్, వాటిని తిరిగి రిసెప్షన్ కేంద్రాల తేవడంలో పాటించాల్సిన జాగ్రత్తలపై తెలియజేశారు. బ్యాలెట్ బాక్సులు సీల్ చేసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అలాగే స్టిక్కర్లు, ఏజెంట్ల సంతకాలు వంటి అన్నింటిపై వివరంగా తెలియజేశారు. ప్రతీ పోలింగ్ కేంద్రానికి 50 మంది ఓటర్లకు ఒక వైలెట్ కలర్ స్కెచ్ పెన్ ఇవ్వడం జరుగుతుందని, దాని ద్వారానే ఓటరు ఓటు వేసేలా చూడాలని తెలిపారు. పోలింగ్ ముగిసిన తర్వాత బ్యాలెట్ బాక్స్ లను క్లోజ్ కంటైనర్ లో మాత్రమే నల్గొండకు పంపించాలని కోరారు. ప్రిసైడింగ్ అధికారి డైరీ, ఫారం- 16 లను పరిశీలించేందుకు అన్ని జిల్లాలలో సరిపోయినన్ని బృందాలను ఏర్పాటు చేయాలని, పిఓ డైరీ పూర్తిగా కరెక్టుగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రిసెప్షన్ సెంటర్లో అప్పగించాల్సిన డాక్యుమెంట్లు అన్ని పూర్తిగా అందించేలా చూడాలన్నారు. పోలింగ్ సిబ్బందికి వసతులు, వారి సంక్షేమంపై దృష్టి సారించాలని అన్నారు. ఎన్నికల నిబంధనల ప్రకారం పోలింగ్ సమయానికి

..మిగతా 2లో

## తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి

ఎమ్మెల్యే మందుల సామేలు

2



## కోదాడలో పర్యటించిన మంత్రి తుమ్మల



2



# కోదాడలో పర్యటించిన మంత్రి తుమ్మల

కోదాడ టౌన్ మే 25 (ప్రజా జ్యోతి): వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు పట్టణంలో పర్యటించారు. శనివారం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నల్గొండ, మిర్యాలగూడ, పర్యటించి కోదాడలోని డీసీసీబీ మాజీ చైర్మన్ పాండురంగారావు నివాసం కు విచ్చేశారు. మాజీ ఎమ్మెల్యే వేనపల్లి చందర్రావు, పాండురంగారావుతో ముచ్చటించారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉంది నేను ఏలాంటిది మాట్లాడను అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ చైర్మన్ పాండురంగారావు, మాజీ ఎమ్మెల్యే వెనేపల్లి చందర్రావు, టిపిసిసి డెలిగేట్ లక్ష్మీనారాయణ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వంగవీటి రామారావు, ఎంపీపీ మల్లెల రాణి బ్రహ్మయ్య, జడ్పిటిసి మండలపు కృష్ణకుమారి శేషు, అల్తాఫ్ హుస్సేన్, కౌన్సిలర్లు మదర్, కైలాస్ స్వామి నాయక్, శెట్టి విజయభాస్కర్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండ ఆగ్రో ఎంప్లాయిస్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

దేవరకొండ మే 25 (ప్రజా జ్యోతి ) దేవరకొండ ఆగ్రో ఎంప్లాయిస్ యూనియన్ సభ్యుల సంవత్సర కాలం ముగిసిన సందర్భంగా నూతన కమిటీ సభ్యులను యూనియన్ సభ్యుల ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఎన్నుకోబడిన నూతన కమిటీ సభ్యులు సంవత్సర కాలానికి గాను వారి బాధ్యతలు నిర్వహించనున్నారు.కొత్తగా ఎన్నుకోబడిన ఆగ్రో ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు గులాం జాఫర్ మాట్లాడుతూ యూనియన్ లో వచ్చేటువంటి సమస్యలు వాటి విధివిధానాలు వాటిని పరిష్కరించే సలహాలు సూచనలను యూనియన్ సభ్యులకు వివరించారు. యూనియన్ సభ్యులకు వచ్చేటువంటి సమస్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ పరిష్కరించే దిశగా అందరికీ సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నుకోబడిన జనరల్ బాడీ సభ్యులు, అధ్యక్షులు జాఫర్,గౌరవ అధ్యక్షులు రాజారావు,గౌరవ ముఖ్య సలహాదారులు మోహన్ రెడ్డి,విజయ్ ఉపాధ్యక్షులు ఎర్ర విజయ్,నాగరాజు ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు,కోశాధికారి కొండల్,సహయ కార్యదర్శి శ్రీకాంత్,అఖిల్, సమన్వయ కార్యదర్శి యాడ వెంకన్న,సహాయ కోశాధికారులు ఆంజనేయులు,స్వామి సోషల్ మీడియా ఇన్చార్జ్ జావీద్,ముఖ్య సలహాదారులుగా జెట్టి శంకర్, రమేష్,శంకర్ బ్రహ్మారెడ్డి, సలహాదారులుగా జెల్లా వెంకటేష్, నరేష్,భాను అశోక్ చక్రవర్తి మరియు యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..



## శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికల పోలింగ్‌కు

# సర్వం సిద్ధం చేయాలి

మొదటి పేజీ తరువాయి...



48 గంటల ముందు ప్రచారం చేయకూడదనే విషయాన్ని, అలాగే 144 సెక్షన్ విధింపు, పోలింగ్ రోజు, పోలింగ్ కు ముందు రోజు ప్రింట్ మీడియాలో జారీ చేసే రాజకీయ ప్రకటనలకు ఎంసీఎంసీ ద్వారా ముందస్తు అనుమతి తీసుకోవాల్సిందిగా రాజకీయ పార్టీలకు అభ్యర్థులకు తెలియజేయాలని సూచించారు. బ్యాలెట్ బాక్సులు తీసుకువచ్చే వాహనాలకు జిపిఎస్ ట్రాకింగ్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. పోలింగ్ ముగిసిన తర్వాత అర్ధరాత్రి సమయానికి నల్గొండ జిల్లా కేంద్రానికి వచ్చేలా చూడాలని, ఎట్టి పరిస్థితులలో మరుసటి రోజు ఉదయం 5 గంటలకు వాటిని స్ట్రాంగ్ రూమ్ లో సీల్ చేసే విధంగా సహకరించాలని కోరారు. పోలింగ్ రోజున ప్రతి రెండు గంటలకు ఒకసారి పోలింగ్ శాతాన్ని తెలియజేసేందుకు టీములను ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా మహిళ ,పురుష ఓటర్ల శాతాన్ని వేరువేరుగా పంపించాలని, పోలింగ్ కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు అనుమతించకూడదని, అంతేకాక వాటర్ బాటిల్లు, ఇంక్ పెన్నులు లాంటివి తీసుకురాకుండా పూర్తిస్థాయిలో తనిఖీలు నిర్వహించాలని అన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర, డిఆర్ఓ డి. రాజ్యలక్ష్మి, ఎమ్మెల్సీ ఎన్నికల జిల్లా స్థాయి అధికారులు హాజరయ్యారు.

# తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి

## ఎమ్మెల్యే మందుల సామేలు



తిరుమలగిరి మే 25 (ప్రజా జ్యోతి) :ఈనెల 27న జరగనున్న పట్లభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో నల్గొండ వరంగల్ ఖమ్మం జిల్లాల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ అన్నారు శని వారం నాడు తిరుమలగిరి మున్సిపల్ పరిధిలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు గతంలో రెండు పర్యాయాలు ఎమ్మెల్సీగా గెలిచిన వారు పట్టభద్రుల సమస్యలను పరిష్కరించడంలో ఘోరంగా విఫలమయ్యారని అన్నారు 10 సంవత్సరాలు రాష్ట్రాన్ని ఏలిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రాన్ని మొత్తం అప్పుల ఊబిలో కి నెట్టారని చెప్పారు ప్రజా సంక్షేమాన్ని విస్మరించి తన సొంత సంక్షేమాన్ని చూసుకున్నారని ఆయన అన్నారు . గతంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న ఒక శక్తిగా నిలిచి పల్లా రాజేశ్వర్ రెడ్డికి పోటీగా అత్యధిక ఓట్లు సాధించారని అని చెప్పారు ఈసారి ఎన్నికల్లో తుంగతుర్తి నియోజకవర్గం నుండి అత్యధిక మెజార్టీని తీసుకురావడానికి మండల పరిధిలోని అందరూ ప్రజాప్రతినిదులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు సైనికులవలె పని చేయాలని ఆయన కోరారు. జూన్ 2న జరిగే తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలని ఆయన కోరారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎన్నికల్లో హామీలు ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో అన్ని గ్యారెంటీలను సమర్ధవంతంగా అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి కే దక్కిందని ఆయన అన్నారు రైతులు పండించిన సన్నధాన్యానికే రాష్ట్ర ప్రభుత్వం 500 రూపాయల బోనసు ప్రకటించిందని అని చెప్పారు రానున్న రోజుల్లో రేషన్ షాపుల ద్వారా పేద ప్రజలకు సన్నబియాన్ని సరఫరా చేయడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ఆయన చెప్పారు రైతులందరికీ రైతుబంధు పథకం కింద నిధులను వారి ఖాతాలో జమ చేశారని చెప్పారు రానున్న రోజుల్లో రైతు రుణమాఫీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కచ్చితంగా అమలు చేసి తీరుతారని ఆయన చెప్పారు గత ప్రభుత్వము లో రైతు సంక్షేమాన్ని విస్మరించిన బిఆర్ఎస్ పార్టీ నేడు కావాలనే రైతులను రెచ్చగొట్టడానికి ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తుందని ఆయన చెప్పారు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు విజయం సాధించడం కోసం ఇప్పటినుండే పార్టీ కార్యకర్తలు గ్రామాల్లో పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయాలని ఆయన అన్నారు పార్టీలో చురుకుగా పనిచేసిన వారికే అవకాశం కల్పిస్తామని అని చెప్పారు ఈ విలేకరుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు చేవిటి వెంకన్న యాదవ్మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వై నరేష్ వర్కింగ్ ప్రెసిడెంట్ జిమ్మి లాల్ ఆవిలమల్లు సర్పంచ్ జోజి , సుంకరి జనార్దన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాలకుర్తి రాజయ్య అవిల మల్లు పోలేబోయిన లింగ యాదవ్ మీడియా ఇన్చార్జి కందుకూరు లక్ష్మయ్య. నవీన్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు

# నల్లగొండ జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన పేరుతో నకిలీ ఫేస్ బుక్ ఐడి

## నకిలీ ఫేస్ బుక్ ఐడి ఏర్పాటు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

నల్లగొండ మే 25(ప్రజాజ్యోతి): నల్గొండ జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన పేరుతో నకిలి ఫేస్ బుక్ ఖాతా ఓపెన్ చేయడమే కాకుండా, ఫ్రెండ్లీ రిక్వెస్ట్ పంపిస్తూ మెసెంజర్లు చాటింగ్ చేస్తున్నారని పేర్కొంటూ ఆయా దినపత్రికలలో ప్రచురితమైన వార్తకు నల్గొండ జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన స్పందించారు. ఈ విషయమై తక్షణమే విచారణ నిర్వహించి బాధ్యులైన వారిని గుర్తించాలని జిల్లా పోలీసు సూపరింటెండెంట్ చందనా దీప్తిని కోరారు. తన పేరుపై నకిలీ ఫేస్ బుక్ ఖాతాను ఓపెన్ చేయడమే కాకుండా, ఫ్రెండ్లీ రిక్వెస్ట్ లను పంపిస్తూ చాటింగ్ ద్వారా మోసాలకు పాల్పడుతున్న వారిని గుర్తించి పూర్తి వివరాలు తెలియజేయాలని, బాధ్యులను గుర్తించిన అనంతరం వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు.



# పట్టభద్రుల ఎన్నికల్లో కెసిఆర్ బలపర్చిన అభ్యర్థి రాకేష్ రెడ్డికి 1వ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి

## బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేష్ రెడ్డి



భువనగిరి,మే 23 (ప్రజాజ్యోతి): నల్లగొండ,ఖమ్మం వరంగల్ పట్టభద్రుల ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి ని భారీ మెజారిటీ తో గెలిపించాలని,బిఆర్ఎస్ పార్టీ నాయకులు చింతల వెంకటేష్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా పార్టీ కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా చింతల మాట్లాడుతూ ప్రశ్నించే గొంతుక రాకేష్ రెడ్డి కావాలా ప్రభు త్వానికి డబ్బా కొట్టె వ్యక్తి కావాలా,విద్యా వంతుడు ప్రభుత్వాన్ని, ప్రశ్నించే,గొంతుక కావాలా, ఒక్కసారి ఆలోచన చేయాల్సిన అవసరం పట్ట భద్రులకు ఎంతైనా ఉందని అన్నారు.కాంగ్రెస్ గవర్నమెంట్ ఫెల్యూర్ గవర్నమెంట్ అని, ఎద్దేవా చేసారు.ప్రభుత్వం ఏర్పడి 6నెలలు కావడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం లో కరెంట్ కోతలు రైతుల కన్నీళ్లు చూడడం తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేసిందేమి లేదని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు వెలు వడగానే రాష్ట్రం లో కీలక పరిణామాలు చోటు చేసు కుంటాయని అతి కొద్ది కాలం లోనే కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోవడం ఖాయమని రాష్ట్ర ప్రజలందరూ కెసిఆర్నే కోరుకుంటున్నారని అన్నారు. అదే విధంగా ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్ రెడ్డి ప్రభుత్వంతో మాట్లాడి, నిరుద్యోగు లకు ఉద్యోగాలు కల్పించడం ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడం తో పాటు ప్రభుత్వం వద్ద పెండింగ్లో ఉన్న,ప్రయివేట్, ఇంటర్,డిగ్రీ కళాశాల,స్కాలర్షిప్ ఫీజు రియాంబర్స్మెంట్ విడుదల చేయడం కానీ,నిరుద్యోగుల సమస్యలు పరిష్కారం చేయడం లో,రాకేష్ రెడ్డి ప్రధాన పాత్ర పోషిస్తాడని అన్నారు. ఇవన్నీ సాధ్యం కావాలంటే పట్టభద్రులు అలోచించి సీరియల్ నంబర్ 3,పై,1వ (మొదటి )ప్రాధాన్యత ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. అలాగె ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జ్ ఇబ్రహీం మాట్లాడుతూ స్నేహ శీలి,విద్య వంతుడు, ప్రశ్నించే గొంతుక,బిట్స్ పిలాని లో గోల్డ్ మెడల్ సాధించిన వ్యక్తి రాకేష్ రెడ్డి అని కొనియాడారు అదే విధంగా,ఆపదలో విద్యా ర్థులను సామాన్య ప్రజలను, సైతం ఆదుకున్న ఆపద్బాం ధవుడు అని అటువంటి మేధావి ని పట్ట భద్రులందరు గుర్తించి భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్య క్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజ నేయులు పట్టణ అధ్యక్ష కార్యదర్శి లు రచ్చ శ్రీనివాస్ రెడ్డి డాక్టర్ అమరేందర్, కొలుపుల అమరేందర్, మైనారిటీ,నాయకులు,బబ్లు తదితరులు పాల్గొన్నారు



## అక్రమంగా నిల్వచేసిన 40 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టివేత

మిర్యాలగూడ, మే 26, (ప్రజాజ్యోతి): మిర్యాలగూడ మండలంలోని ఊట్లపల్లి గ్రామంలో రెండు గృహాలలో అక్రమంగా నిల్వచేసిన 40 క్వింటాళ్ల (పిడిఎస్) ప్రజా పంపిణీ బియ్యాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు సివిల్ సప్లై ఆర్ఐ సురేందర్ సింగ్ తెలిపారు. గ్రామానికి చెందిన బొల్లెద్దు పాపయ్య, నారాయణలు గత కొంతకాలంగా రేషన్ కార్డు లబ్ధిదారుల నుండి అక్రమంగా రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి, ఎక్కువ ధరకు విక్రయిస్తున్నారని విశ్వసనీయ సమాచారంతో శుక్రవారం రాత్రి రూరల్ పోలీసులతో కలిసి దాడులు నిర్వహించడంతో వారి వారి ఇండ్లలో నిల్వచేసిన 40 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఇరువురి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ పోలీసులు తెలిపారు.

## బిఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్‌రెడ్డిని గెలిపించాలి

### సూర్కంటి శ్రీనివాస్ రెడ్డి

చౌటుప్పల్ మే 25 ( ప్రజా జ్యోతి ) వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డిని పట్టభద్రులు ఆశీర్వదించి, భారీ మెజార్టీతో గెలిపించాలని బిఆర్ఎస్ దేవలమ్మనాగారం గ్రామ శాఖ అధ్యక్షుడు సూర్కంటి శ్రీనివాస్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. శనివారం దేవలమ్మ నాగారంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అబద్ధపు హామీలతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఆరు నెలల కాలంలోనే ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని విమర్శించారు. మూడవ వరసలో 1వ నెంబర్ వేసి ప్రశ్నించే గొంతుక రాకేష్ రెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపించాలని పట్టభద్రులను కోరారు. ఈ కార్యక్రమం లో బిఆరెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## తెలంగాణ యాసను కాపాడిన మల్లన్నను ఎమ్మెల్సీగా గెలిపించాలి

### కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు యామ గాని బిక్షం

తుంగతుర్తి మే 25 (ప్రజా జ్యోతి) : తెలంగాణ యాస భాష ను కాపాడిన తీన్మార్ మల్లన్న కు విజ్ఞులైన పట్టభద్రులు ఆలోచించి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఎమ్మెల్సీగా గెలిపించాలని సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు యామ గాని భిక్షం పట్ట భద్రులను కోరారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... బీసీ సామాజిక వర్గానికి చెందిన మల్లన్న నిత్యం ప్రజా సమస్యలపై నాటి కెసిఆర్ ప్రభుత్వం పై జర్నలిస్టుగా అలుపెరుగని పోరాటం చేశారని గుర్తు చేశారు. ఈనెల 27న జరగనున్న ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల్లో మల్లన్నను గెలిపించి తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను కాపాడాలని కోరారు. ఈ ప్రాంత పట్ట భద్రులు విజ్ఞులని తీన్మార్ మల్లన్న ను కచ్చితంగా గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యం బతకాలంటే తీన్మార్ మల్లన్న గెలవాలని చెప్పారు.



## ప్రజలను మాయమాటలతో మోసగించిన ప్రభుత్వం

### కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీలకు కనువిప్పు కలిగేలా తీర్పు ఇవ్వాలి..

### భాజపా సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్సీ నారపరాజు. రామ్ చందర్ రావు



కోదాడ టౌన్ మే 25 ( ప్రజా జ్యోతి): మోసపూరిత హామీలతో కాంగ్రెస్ పార్టీ అధికారం దక్కించుకుందని భాజపా సీనియర్ నేత మాజీ ఎమ్మెల్సీ నారపరాజు. రామ్ చందర్ రావు అన్నారు. ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో భాగంగా బిజెపి పార్టీ అభ్యర్థి గుజ్జుల. ప్రేమేందర్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ కోదాడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఐదు నెలలు గడుస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన6 గ్యారంటీల హామీలను నెరవేర్చలేక పోయిందన్నారు. గత 10 ఏళ్లుగా కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలను నెరవేర్చిందన్నారు. రాష్ట్రంలో భాజపా పుంజుకుంటుందని పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి పార్టీ అత్యధిక స్థానాల్లో విజయం సాధిస్తుందని అలాగే దేశవ్యాప్తంగా 400 పైగా స్థానాలు గెలిచి ముచ్చటగా మూడోసారి నరేంద్ర మోడీ ప్రధాని అవుతారని ధీమా వ్యక్తం చేశారు. నమ్ముకున్న సిద్ధాంతానికి కట్టుబడి ఉన్న నిబద్ధతగల నాయకుడు శాసనమండిలో పోరాడే సత్తా ఉన్న గుజ్జుల. ప్రేమేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు బొబ్బ. భాగ్యరెడ్డి, ఎమ్మెల్సీ ఎన్నికల కోదాడ అసెంబ్లీ ఇన్చార్జ్ విద్యాసాగర్, కోదాడ అసెంబ్లీ కన్వీనర్ కనగాల. నారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కిరాజు. యశ్వంత్, సీనియర్ నాయకురాలు నూనె. సులోచన,కవితా రెడ్డి, ఓరుగంటి. కిట్టు తదితరులు పాల్గొన్నారు.....



## పట్టభద్రుల ఎన్నికలలో తీన్మార్ మల్లన్నను గెలిపించండి

### యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బర్రె నరేష్

భువనగిరి,మే 25 (ప్రజాజ్యోతి): ఖమ్మం నల్లగొండ వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ను భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరిన యువజన కాంగ్రెస్ యాదాద్రి జిల్లా అధ్యక్షులు బర్రె నరేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న ను గెలిపిం చాలని ప్రజా సమస్య లను ప్రశ్నిస్తున్న గొంతుకను గెలిపిం చాలని అన్నారు పట్ట బద్రుల ఓటర్ల తో మాట్లాడుతూ కష్ట కాలం లో విద్యార్థుల ను మరియు సామాన్య ప్రజలను ఆర్థికంగా, మరియు ఇతర విధాలుగా ఆదుకునే,నాయకుడు ప్రభుత్వం తో మాట్లాడి ప్రభుత్వ ఉద్యోగాలు విడుదల చేయిస్తాడని అన్నారు పట్టభద్రుల సమస్యలు తీరాలంటే తీన్మార్ మల్లన్న ను, విద్యార్థులు ఉద్యోగులు, ఉపాధ్యాయులు ప్రభుత్వ ప్రయివేట్ సంస్థల్లో పని చేసే పట్టభద్రులు అందరు కలిసి భారీ మెజారిటీ తో గెలిపిం చాలని కోరారు కార్యక్రమంలో కూర శివ కుమార్,యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్య దర్శి పిల్లి సాయి,బొమ్మ రవీందర్,పిట్టల శేఖర్ తదితరులు పాల్గొన్నారు

## ఇంటర్ బోర్డు అధికారుల నిర్లక్ష్యం, మార్కులు తారుమారు



నాంపల్లి, మే,25(ప్రజాజ్యోతి): ఇంటర్ పేపర్ వాల్యూవేషన్ లో సరైన జాగ్రత్తలు తీసుకోకుండా నిర్లక్ష్యం వహించి ఇష్టానుసారంగా మార్కులు తారుమారు చేసి ప్రతిభవంతులైన ఎక్కువ మార్కులు సాధించినప్పటికీ తక్కువ మార్కులు వేసి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు. ఇది ముమ్మాటికి ఇంటర్ బోర్డ్ అధికారుల నిర్లక్ష్యమే అని బీజేవైఎం నాంపల్లి మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్ మండిపడ్డారు. శనివారం మండల కేంద్రంలో మీడియాతో మాట్లాడారు. కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం మొట్టమొదటిసారి జరిగిన ఇంటర్ పరీక్షల పేపర్ వ్యాల్యూషన్ లో ఇంటర్ బోర్డు అధికారులు గతంలో జరిగిన తప్పిదాలు తెలిసి కూడా వాటిని దృష్టిలో ఉంచుకొని పేపర్ వాల్యుయేషన్ లో నాణ్యత ఉండేవిధంగా చర్యలు తీసుకోవాల్సింది, పోయి వేలాది మంది విద్యార్థుల జీవితాలు అమోదయంలో పడేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము అన్నారు. 2019లో ఇంటర్ బోర్డు అధికారుల నిర్లక్ష్యం వల్ల విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుని ప్రాణాలు కోల్పోయిన సంఘటనలను జరిగినప్పుడు అదే నిర్లక్ష్య పూరిత వైఖరిని మరొకసారి తెరపైకి తేవడం దేనికి సంకేతం అని ప్రశ్నించారు. పేపర్ వాల్యుయేషన్ సక్రమంగా చేయకుండా నిర్లక్ష్యం వహించిన వారిపైన సరైన చర్యలు తీసుకోకపోవడం గతంలో జరిగిన తప్పిదాలు మళ్లీ జరగడానికి కారణం అని,విద్యార్థుల జీవితాలు వారి భవిష్యత్తు పైన ప్రభుత్వాలకు ఇంత చిన్నచూపు ఎందుకని ప్రశ్నించారు. వేలాదిమంది విద్యార్థుల జీవితాలు ప్రశ్నార్థకంగా మారాయన్నారు. వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని తగిన జాగ్రత్తలు తీసుకోవలసిన ఇంటర్ బోర్డు అధికారులు తమకు ఏమి తెలియదన్నట్టు చేసిన తప్పిదాలను చేసి న్యాయం చేస్తామని హామీలు ఇస్తే సరిపోదని హేచ్చరించారు. విద్యార్థులు ఒక్కొక్క పేపర్ కు 1000 రూపాయలు ఫీజు చెల్లించి రీ వెరిఫికేషన్ అప్లై చేసుకుంటున్నారు. ఎంతో మంది పేద విద్యార్థులకు ఫీజు చెల్లించలేని కారణాలవల్ల రీ వెరిఫికేషన్ పెట్టుకోలేని పరిస్థితి వల్ల తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉంది. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అన్నారు. లేనియెడల భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో ఇంటర్ బోర్డు ముట్టడి చేస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# పట్టబద్రులలారా తీన్మార్ మల్లన్నను అత్యధిక భారీ మెజార్టీతో గెలిపించండి

**కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు పంది శ్రీనివాస్**



నాగారం మే25 ప్రజా జ్యోతి: నల్గొండ, వరంగల్, ఖమ్మం, పట్టభద్రులారా (చింతపండు నవీన్) తీన్మార్ మల్లన్న ను భారీ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని శనివారం ఒక ప్రకటనలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పంది శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న ఎంతోమంది పేద విద్యార్థులను ఉచితంగా కార్పొరేట్ విద్యాలయాలల్లో చదివించటం జరిగిందని అన్నారు. మరెన్నో విద్యార్థుల సమస్యల్ని పరిష్కరించి ఉద్యోగాల రిత్యా ఎంతోమంది నిరుద్యోగులకు ప్లేస్మెంట్లు ఇప్పించి, పేద విద్యార్థులను సైతం పైచదువుల కొరకు ఇతర విదేశాలకు పంపించిన ఘనకీర్తి మల్లన్నకే దక్కిందని కొనియాడారు. ఎమ్మెల్సీగా మల్లన్న పోటీ చేస్తే పత్యర్థుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయన్నారు, ప్రజల, పట్టభద్రుల, నిరుద్యోగుల గుండెల్లో వెలుగు జ్యోతై నిండిన మల్లన్నను చూసి ఇక మేము ఓడిపోతామనే బ్రమలో పడిపోయి లేనిపోని అపనిందెలతో మల్లన్న పై విరుచుకుపడుతున్నారని అన్నారు. దమ్ము, ధైర్యం, సబ్జెక్ట్, వాక్చాతుర్యమున్న మల్లన్న చూసి పత్యర్థులు భయపడిపోతున్నారని అన్నారు. ఇప్పటికీ తన క్యూన్యూస్ ఛానల్ ముందు ఎంతోమంది బిఆర్ఎస్ నాయకుల బాధితులు ప్రతిరోజు క్యూ కట్టి తమ బాధను, గోడును, మల్లన్నకు చెప్పుకొని కన్నీరు మున్నీరవుతు న్నారని తెలిపారు. అట్టి వారి సమస్య తన సమస్యగా భావించి వారి సమస్యల్ని చేత పట్టుకుని ముందు వరుసలో నిలబడి పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. మల్లన్న ఆత్రుత,ఆలోచన నిత్యం ప్రజల బాగుకోసం, నిరుద్యోగుల బ్రతుకులు బాగుపడాలని ఆరాటపడుతూ, పేదవిద్యార్థులు విద్యారంగంలో ఉత్తమమైన మార్కులతో రాణించి ఉన్నతమైన పదవులలో బడుగు బలహీన వర్గాల విద్యార్థులు ఉండాలని తపన పడే వ్యక్తి మల్లన్నని అన్నారు. కావున నల్గొండ,వరంగల్,ఖమ్మం, పట్టభద్రుల, నిరుద్యోగుల, బ్రతుకులు బాగు పడాలంటే తీన్మార్ మల్లన్నకు అత్యధిక భారీ మెజార్టీతో ఓటు వేసి గెలిపించి పెద్దల సభకు మల్లన్నను పంపించాల్సిందిగా ఓటర్లను కోరారు.



## పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల్లో మల్లన్నను గెలిపించండి

కోదాడ టౌన్ మే 25 ( ప్రజా జ్యోతి): ఈ నెల 27న జరుగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలబర్చిన అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు గ్రాడ్యుయేట్లు రెండో వరసలో మొదటి ప్రాధాన్యత(1) ఇచ్చి గెలిపించాలని కోరుతూ స్థానిక కేఆర్ ఆర్ కళాశాల మైదానంలో ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు భూక్యా కోట్యా నాయక్7వ వార్డు కౌన్సిలర్ ధరావత్ కైలాస్వామి నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పట్టభద్రుల,నిరుద్యోగుల సమస్యలు కాంగ్రెస్ తోనే పరిష్కారం భాజపా,భారాస నాయకులు మా అభ్యర్థి తీన్మార్ మల్లన్నపై మరియు మా ప్రియతమ నాయకుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి పై ఆరోపిస్తున్న అసత్య ప్రచారాలు మానుకోవాలని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ బానోత్ గోబ్ర నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బాణోతు జీవన్ నాయక్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు భూక్యా రవి నాయక్, కాంగ్రెస్ పార్టీ ఎస్టి సెల్ నాయకుడు బర్మవత్ రాజు నాయక్, .శ్రీను, బాణోతు. శివలాల్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేశ్‌రెడ్డిని గెలిపించాలి

**మాజీ సర్పంచ్ మునుకుంట్ల భానుచంద్రం గౌడ్**

భూదాన్ పోచంపల్లి, మే 25 ( ప్రజాజ్యోతి ) : వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీఅభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డిని పట్టభద్రులు ఆశీర్వదించి, భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ



సర్పంచ్ మునుకుంట్ల భానుచంద్రం గౌడ్ కోరారు. శనివారం రోజున భూదాన్ పోచంపల్లిలోని ముక్తపూర్ గ్రామంలో బిఆరెస్ నాయకులు పట్టభద్రుల ఇంటి ఇంటికి వెళ్లి మూడవ వరసలో 1వ నెంబర్ వేసి ప్రశ్నించే గొంతుక రాకేష్ రెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపించాలని పట్టభద్రులను కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ సిద్దగోని రాజమల్లేష్ గౌడ్ బిఆరెస్ పట్టణ ఉపాధ్యక్షుడు కొండమాడుగు రోషన్ జక్కలి ఐలయ్య యాదవ్ వార్డ్ అధ్యక్షుడు గోదాస్ పాండు పోతగాళ్ల నర్సింహా సిద్దగోని పాండు కొండమాడుగు స్వామి దొరగళ్ళ బాలక్రిష్ణ ఆనంద్ సాయి తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించండి

**ఎమ్మెల్యే మందుల సామేల్**



అడ్డగూడూరు మే 25 ప్రజా జ్యోతి న్యూస్ -:.అడ్డగూడూరు మండలం ధర్మారం గ్రామంలో శు క్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాం గ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పట్టభద్రులను కోరారు అసెంబ్లీ ఎన్నికలలో ప్రజలకు హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీలలో వంద రోజుల కాలంలోనే ఐదింటిని అమలు చేసి ప్రజల మన్నన లు పొందినట్లు పేర్కొన్నారు తుంగతుర్తి నియోజక వర్గంలో ప్రజల మౌలిక సదుపాయాల కల్పనకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు తొమ్మిదన్నర సంవత్సరాలపాలన సాగించిన బీఆర్ఎస్ ప్రభుత్వం చేసింది ఏమి లేదని బీటీరోడ్లను మట్టిరోడ్లకంటే అధ్వానంగా మార్చిందన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలబోయిన లింగయ్య యాదవ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాశం సత్యనారాయణ పైల సోమిరెడ్డి నిమ్మన గోటి జోజి కుకునూరి విష్ణువర్ధన్ రెడ్డి బాలముల సైదులు మహిళా అధ్యక్షురాలు సబితా రెడ్డి చెరుకు వెంకన్న కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## చివరి రోజు యువనేత సిద్ధార్థ ముమ్మర ప్రచారం



మిర్యాలగూడ, మే 26, ( ప్రజా జ్యోతి ): నల్లగొండ వరంగల్ ఖమ్మం పట్టభద్రుల నియోజకవర్గాల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రచారం చివరి రోజు అయిన శనివారం నాడు బి ఆర్ ఎస్ యువ నేత, ఎన్ బి ఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ మిర్యాలగూడ పట్టణంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టిఆర్ఎస్ అభ్యర్థి ఎనుగుల రాకేష్ రెడ్డి కి ఓటు వేయాలంటూ చైతన్య నగర్ లోని చౌదరి ఫంక్షన్ హాల్ లో జరుగుతున్న యోగా శిక్షణ తరగతుల్లో పాల్గొన్న పట్టభద్రులను ఓట్లు అభ్యర్థించారు. అనంతరం స్థానిక గ్రంథాలయంలోని పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న పట్టభద్రులను ఓట్లు అభ్యర్థించారు. అధికార పార్టీ ఆగడాలను ప్రశ్నించేందుకు పెద్దల సభలో ప్రజా గొంతుక వినిపించేందుకు రాకేష్ రెడ్డి గెలుపు అనివార్యమని అన్నారు. అత్యధిక మెజార్టీతో రాకేష్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఇంతియాజ్ అలీ,సీనియర్ నాయకులు అన్న భీమోజు నాగార్జున చారి, టిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి షోయబ్,పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్,కౌన్సిలర్ తిరుమలగిరి స్వర్ణలత వజ్రం,గుడిసె దుర్గ ప్రసాద్,గౌతమ్,చోటు,తీరం దాసు విష్ణు,కుంచం రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బ్యాడ్మింటన్‌లో అత్యుత్తమ ఆటతో దేశానికి పేరు తేవాలి

**ఎమ్మెల్యే బిఎల్ఆర్**

**క్రీడాకారుడు శశాంక్ కు 50 వేల నగదు అందజేత**



మిర్యాలగూడ, మే 26, ( ప్రజా జ్యోతి ): బ్యాడ్మింటన్ క్రీడలో అత్యుత్తమ ప్రదర్శన తో దేశానికి పథకాలు తెచ్చి, ఖ్యాతి ని తీసుకురావాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ )ఆకాంక్షించారు. శనివారం మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక క్లియో స్పోర్ట్స్ క్లబ్ లో పట్టణానికి చెందిన బ్యాడ్మింటన్ క్రీడాకారుడు వనమాల శశాంక్ కు 50వేల రూపాయల నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు.ఇటీవల ఈనెల 15 నుండి 18 తారీకులలో గోవాలో జరిగిన అండర్ 15 బ్యాడ్మింటన్ ర్యాంకింగ్ టోర్నమెంట్ లలో శశాంక్ ఆల్ ఇండియా విజేతగా నిలిచాడని, భవిష్యత్తులో ప్రొఫెషనల్ క్రీడల్లో ముందుకు వెళ్లేందుకు అవసరాగా క్లియో స్పోర్ట్స్ వారు ప్రోత్సాహక నగదు బహుమతి అందజేయటం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## ముదిరాజులను బీసీడి నుండి బీసీఏ లోకి మార్చలి



నాగారం మే 25 ప్రజా జ్యోతి: ముదిరాజులను బిసి-డి నుండి బీసీఏలోకి మార్చాలని ముదిరాజ్ హక్కుల పోరాట సమితి మండల నాయకులు బైరబోయిన శ్రీనివాసులు శనివారం పత్రికా ప్రకటనలో తెలిపారు. ముదిరాజ్ లను బీసీడీలోనే కొనసాగించడం వలన పొందాల్సిన హక్కుల్ని పొందలేక అన్యాయానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బి సి డి నుండి బీసీఏలోకి మార్చినప్పుడే ముదిరాజులకు ఖచ్చితమైన న్యాయం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం చేపల చెరువులను ముదిరాజుల హక్కుగా భావించి వారికే అప్పజెప్పాలని కోరారు. చేపల చెరువులను కాంట్రాక్టర్లకు అప్పచెప్పడం వలన ముదిరాజులు ఉపాధిని కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. జనాభా దామాషా ప్రకారం ముదిరాజులకు రాజకీయాలలో రిజర్వేషన్ కల్పించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# మిర్యాలగూడ మున్సిపాలిటీలో ముసలం..

# చైర్మన్ వర్సెస్ కమిషనర్?

**కమిషనర్ గది లో సిసి కెమెరా ఏర్పాటు చేయించిన చైర్మన్....**

**తొలగించిన కమీషనర్**

**డ్యూటీ లో దూకుడు పెంచిన కమీషనర్...నచ్చక చిన్న లోపాల్ని వైరల్ చేసే పనిలో కొందరు**




మిర్యాలగూడ, మే 26, ( ప్రజా జ్యోతి ): దినాభివృద్ధి చెందుతున్న మిర్యాలగూడ గ్రేడ్ వన్ మున్సిపాలిటీ లో గత కొంతకాలంగా అంతర్గత పోరు నడుస్తున్నట్లు.... అది చైర్మన్ వర్సెస్ కమిషనర్ తీరుగా ఉన్నట్లు సదరు కార్యాలయంలోనే పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతుంది... కమిషనర్ లేని సమయంలో సాక్షాత్తు ఆయన గది తలుపులు తెరిచి చైర్మన్ సీసీ కెమెరా ఏర్పాటు చేయించినట్లు... కమిషనర్ దానిని తొలగించడంతోపాటు.. పై అధికారులకు ఫిర్యాదు చేసేందుకు ప్రయత్నించినట్లు దీంతో ఇద్దరి మధ్య పోరపోచ్చాలు తలెత్తినట్లు ప్రచారం నడుస్తుంది... దీనిలో భాగంగానే ఎప్పుడో జరిగిన ... టేబుల్ పై కాళ్లు పెట్టి నిద్రించిన కమిషనర్ ఫోటోను తీసి... మూడు రోజులుగా సోషల్ మీడియా వేదికలుగా విస్తృతంగా ప్రచారం చేస్తున్నట్లు కార్యాలయ సిబ్బంది పెద్ద ఎత్తున చర్చించుకుంటున్నట్లు విశ్వసనీయ సమాచారం. డ్యూటీలో నిక్కచ్చిగా... దూకుడుగా ఉన్న కమిషనర్ తీరు మింగుడు పడక ఆయన పై ఈ ప్రచారం నిర్వహిస్తున్నారని మిర్యాలగూడ పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. వాణిజ్య పట్టణంగా అభివృద్ధి చెందుతున్న మిర్యాలగూడ

మున్సిపాలిటీ లో గత దశాబ్ద కాలంగా చైర్మన్ తిరునగరు భార్గవ్ కుటుంబం పాలకవర్గం బాధ్యతలు నిర్వహిస్తుంది.గతం ఆయన భార్య నాగలక్ష్మి, ఆపై భార్గవ్ చైర్మన్ గా కొనసాగుతున్నాడు. మున్సిపాలిటీలో జరిగే ప్రతి కదలిక తెలిసేలా దాదాపు 52 కెమెరాలు ఏర్పాటు చేసినట్లు సమాచారం. ప్రతి గదిలో జరిగే కదలికలన్నీ తనకు తెలిసేలా చైర్మనే ఈ ఏర్పాటు చేసినట్లు ప్రచారం జరుగుతుంది. ఎన్నికల బదిలీల్లో భాగంగా కొద్ది నెలల క్రితం మున్సిపల్ కమిషనర్ గా హైదరాబాద్ నుండి ఎండి యూసుఫ్ మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టారు. వచ్చి రావడంతోటే డ్యూటీ పై దూకుడు చూపించారు. అధికారి అంటే కార్యాలయానికి మాత్రమే పరిమితం కాకుండా ఎక్కడ సమస్య ఉన్నా అక్కడికి వెళ్లి వెంటనే పరిష్కారం వైపు చర్యలు చేపట్టిన సంఘటనలు ఉన్నాయి. గతంలో మిర్యాలగూడకు సరఫరా అయ్యే తాగు నీటి ఫిల్టర్ బెడ్ వద్ద ఏళ్ల తరబడి పేరుకుపోయిన వ్యర్థాలను దగ్గరుండి తొలగించడంతో పట్టణ ప్రజలు కమిషనర్ పనితీరుపై హర్షం వ్యక్తం చేశారు. పన్నుల వసూలు, బకాయి దారులపై కొరడా జూళి పించడంలో, నూతన భవనాల నిర్మాణాలకు పర్మిషన్ ఇచ్చే విషయంలో కచ్చితంగా నిబంధనలు అమలు చేస్తూ నిక్కచ్చిగా వ్యవహరిస్తున్నారని సమాచారం . కొన్ని విషయాల్లో నిబంధనలకు విరుద్ధంగా తాను వ్యవహరించబోనంటూ చైర్మన్ తో విభేదించినట్లు ప్రచారం జరుగుతుంది. ఆయన బాధ్యతలు చేపట్టిన తర్వాత కార్యాలయంలో అనవసరంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు అన్నిటిని తొలగించి వేశారు. ఈ క్రమంలో గత 20 రోజుల క్రితం కమిషనర్ హైదరాబాద్ వెళ్లిన సమయంలో ఆయన చాంబర్ తలుపులు తీసి గదిలో సీసీ కెమెరా ఏర్పాటు చేయించినట్లుసమాచారం.మరిసటి రోజు విధులకు హాజరైన కమిషనర్ తన గదిలో సీసీ కెమెరా ఏర్పాటు పై కింది స్థాయి సిబ్బందిని ప్రశ్నించడంతో చైర్మన్ ఆదేశాలతో ఏర్పాటు చేసినట్లు తెలిపినట్లు విశ్వసనీయ సమాచారం.విషయం బహిర్గతం కావడంతో కెమెరాను తొలగించడమే కాకుండా తాను లేని సమయంలో అనుమతి లేకుండా తన గది తాళం తెరిచినందుకు చైర్మన్ పై ఫిర్యాదు చేసేందుకు లెటర్ సిద్ధం చేయాలంటూ కార్యాలయ సిబ్బందిని ఆదేశించగా, వారు విషయాన్ని చైర్మన్ చెవిలో వేసినట్లు, హుటాహుటిన చైర్మన్ కమిషనర్ గదికి చేరుకొని అతన్ని బుజ్జగించే పని చేసినట్లు విశ్వసనీయ సమాచారం కాగా తన ఆదేశాన్ని చైర్మన్ కు బహిర్గతం చేసిన సిబ్బందిపై కమిషనర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్లు ప్రచారం జరుగుతుంది. దీంతో కమిషనర్ పై అక్కసు తో కొందరు సిబ్బంది, ప్రజా ప్రతినిధులు ఎంపీ పోలింగ్ సందర్భంగా రాత్రి వరకు విధులు నిర్వహించి మరుసటి రోజు బడలికలతో కార్యాలయంలో కాస్త కునుకు తీసిన కమిషనర్ ను కొందరు ఫోటోలు తీసి వాటిని సోషల్ మీడియా వేదికగా వైరల్ గా చేసి కక్ష సాధింపు చర్యలకు పాల్పడ్డట్లుగా చర్చించుకుంటున్నారు. ఈ అంశంలో కొందరి సిబ్బంది పాత్ర కూడా ఉన్నట్లు పెద్ద ఎత్తున చర్చ కొనసాగుతుంది. విధుల్లో నిజాయితీగా వ్యవహరిస్తున్న తమ కమిషనర్ పై ఇలా ప్రచారం చేయటం మంచి పద్ధతి కాదంటూ కార్యాలయ సిబ్బంది బహిరంగంగా చర్చించుకుంటున్నట్లు సమాచారం.మున్సిపాలిటీలో పుట్టిన ఈ ముసలం ఇంకెన్ని సంఘటనను వెలుగులోకి వస్తాయోనని పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు.

# అశోక్ సార్ విజయానికి పట్టభద్రులందరూ కృషి చేయాలి

**బహుజన సమాజ్ పార్టీ మద్దతు అశోక్ గౌడ్ కే**

**బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు కొండమీద నరసింహా రావు**




హుజూర్ నగర్ మే 25(ప్రజా జ్యోతి): అశోక్ సార్ విజయానికి పట్టభద్రులందరూ కృషి చేయాలని బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు కొండమీది నరసింహారావు కోరారు. శనివారం బహుజన్ సమాజ్ పార్టీ హుజూర్ నగర్ నియోజకవర్గ అధ్యక్షులు కొండమీది నరసింహారావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ ఆదేశానుసారం స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నటువంటి వరంగల్ నల్లగొండ ఖమ్మం ఎమ్మెల్సీ అభ్యర్థి పాలకూరి అశోక్ కుమార్ గౌడ్ మద్దతుగా పిలుపునివ్వడం జరిగిందాని పట్టుబద్దులు ఎంత అశోక్ సార్ గెలుపు కొరకు పాటుపడాలని పిలుపు ఇచ్చారు.కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నటువంటి ఊసరవల్లి తీన్మార్ మల్లయ్య బహుజన వాదినంటూ బహుజనల పక్షాన చేరి బహుజనులను మోసం చేసి ఎన్నికల ఆపడవిటిలో 57 కేసులు చూపిస్తున్నటువంటి తీన్మార్ మల్లయ్యకు నిరుద్యోగుల పక్షాన కొట్లాడే అర్హత ఉన్నదా... గత ప్రభుత్వంలో బిఆర్ఎస్ పార్టీని అడ్డుపెట్టుకొని రెండుసార్లు గెలిచిన పల్లా రాజేశ్వర్ రెడ్డి నిరుద్యోగుల్ని మోసం చేసి నిరుద్యోగ భృతి 3000 రూపాయలు ఇస్తానని చెప్పిన బి ఆర్ఎస్ (టీ ఆర్ ఎస్)ప్రభుత్వం ఇప్పుడు ఏ మొహం పెట్టుకొని మళ్ళీ ఏనుగుల రాకేష్ రెడ్డిని నిలబెట్టి ఓట్లు అడుగుతుంది. కాబట్టి పట్టబద్రులారా మీ అమూల్యమైనటువంటి ఓటును స్వతంత్ర అభ్యర్థిగా బహుజన్ సమాజ్ పార్టీ మద్దతిస్తున్న పాలకూరి అశోక్ కుమార్ గౌడ్ సీరియల్ నెంబర్ 18 మీద మీ అమూల్యమైన మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి నిరుద్యోగులపక్ష ప్రశ్నించే గొంతుకను శాసనమండలికి పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ ఉపాధ్యక్షులు అమరవరపు వెంకటేశ్వర్లు నియోజకవర్గ కోశాధికారి మేరిగా మట్టపల్లి హుజూర్ నగర్ మండల అధ్యక్షులు సతీష్ పాల్గొనడం జరిగింది.



# బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి

**ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి తంగేళ్ల సత్తయ్య**

సంస్థాన్ నారాయణపురం, మే 25, (ప్రజాజ్యోతి) : బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిని గెలిపించాలని బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి తంగెళ్ల సత్తయ్య పట్టభద్రులను కోరారు. శనివారం నాడు ఆయన సంస్థాన్ నారాయణపురం మండలంలోని పలు గ్రామాలలో ఎమ్మెల్సీ ఓట్ల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తంగేళ్ల సత్తయ్య మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం మరోసారి కొలువు తీరని ఉన్నదని తెలిపారు. తెలంగాణలో నిరుద్యోగుల పట్ల గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు కక్షపూరితంగా వ్యవహరించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సైతం నిరుద్యోగులను పట్టించుకోవడం లేదన్నారు. బిజెపి నల్లగొండ ఖమ్మం వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీగా గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిని గెలిపిస్తే శాసన మండలిలో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తారని తెలిపారు. నిరుద్యోగులు పట్టభద్రుల కోసం ప్రశ్నించే బిజెపి అభ్యర్థిని గెలిపించాలని ఆయన కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో సీనియర్ నాయకులు సూరెపెల్లి శివాజీ, ఆత్మూరి రాములు గుండె మల్లేష్ గోధుమ గడ్డ వెంకట్రెడ్డి కుర్ర నరేందర్ నాయక్ ఆత్మూరి గిరి తల్లోజు నవీన చారి తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు అమ్మే వారిపై పోలీస్ కేసులు నమోదు

**మిర్యాలగూడ, శాలిగౌరారంలలో పెద్ద ఎత్తున నకిలీ పత్తి విత్తనాల పట్టివేత**

**పోలీస్, వ్యవసాయ శాఖ అధికారుల విస్తృత తనిఖీలు**

**తనిఖీల్లో పట్టుబడ్డ వారిపై కేసులు నమోదు**

**నకిలీ విత్తనాలు అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం**

**జిల్లా వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు శ్రవణ్**





నల్లగొండ మే 25(ప్రజాజ్యోతి): ప్రతినిధి : గురువారం రాత్రి పోలీస్, వ్యవసాయ శాఖ అధికారులు విస్తృత తనిఖీలు నిర్వహించి శాలిగౌరారం, మిర్యాలగూడ మండలాలలో అనుమానస్పద పత్తి విత్తనాలు తరలిస్తున్న వారిపై దాడి చేసి పెద్ద ఎత్తున నకిలీ పత్తి విత్తనాలను పట్టుకున్నట్లు జిల్లా వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు శ్రవణ్ తెలిపారు. ఈ తనిఖీలలో భాగంగా మిర్యాలగూడ పట్టణంలో అనుమానాస్పదంగా తరలిస్తున్న 260 కిలోల పత్తి విత్తనాలు పట్టుకోవడం జరిగిందని, అంతేకాక వారిపై ఐపీసీ సెక్షన్ 420 సెక్షన్ ప్రకారం ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసి తదుపరి విచారణ కొరకు ఆదేశించినట్లు తెలిపారు. అలాగే శాలిగౌరారం మండలంలో నకిలీ పత్తి విత్తనాలను గుర్తించడం జరిగిందని, మండలానికి సంబంధించిన ఖమ్మం పాటి సోమయ్య సన్నాఫ్ సైదయ్య వారి వద్ద నుంచి 20 కేజీల బస్తా నకిలీ పత్తి విత్తనాలు గుర్తించి వారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు తెలిపారు. దొరికిన విత్తనాలను బిటి త్రీ విత్తనాలుగా గుర్తించి పరీక్షకై ల్యాబ్ కు పంపించినట్లు వెల్లడించారు. జిల్లాలోని వ్యవసాయ విస్తరణ అధికారులు వారి పరిధిలోని గ్రామాలలో పత్తి, వరి విత్తనాలపై రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలపై రైతులకు ఎప్పటికప్పుడు సలహాలు, సూచనలు తెలియజేస్తున్నారని, మండల వ్యవసాయ అధికారులు మండలంలోని విత్తన విక్రయ డీలర్ల షాపులను విస్తృతంగా తనిఖీ చేసి వారి వద్ద నకిలీ విత్తనాలు గుర్తించినట్లయితే వారిపై పిడి యాక్ట్ కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు.

# పట్టభద్రుల ఉప ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రంలో అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలి

## రెవెన్యూ అదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్

నల్లగొండ మే 25(ప్రజాజ్యోతి): శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రంలో అన్ని ఏర్పాట్లను పూర్తిచేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్ అధికారులు ఆదేశించారు. శనివారం ఆయన వరంగల్- ఖమ్మం- నల్గొండ శాసనమండలి పట్టబధ్రుల ఉప ఎన్నికలకు సంబంధించి నల్గొండ జిల్లా ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని ఏర్పాటు చేసిన సెయింట్ అల్ఫాన్స్ పాఠశాలను సందర్శించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. పోలింగ్ సిబ్బందికి బ్యాలెట్ బాక్సులు, పోలింగ్ సామాగ్రి, ఇతర స్టాట్యుటరీ మెటీరియల్



అందజేసేందుకుగాను అవసరమైన హెల్ప్ డెస్క్ ను, చైర్స్ ,బ్యాలెట్ బాక్స్ లు ఉంచుకునేందుకు స్థలాన్ని ఏర్పాటు చేయాలని, రెండు లాప్టాప్ లు సిద్ధంగా ఉంచుకుని అవసరమైన సమాచారం అంతటిని పోలింగ్ సిబ్బందికి తెలిసే విధంగా చూడాలని, పోలింగ్ విధులకు హాజరైన సిబ్బంది సంతకాలు తీసుకుని అటెండెన్స్ రిజిస్టర్ను నిర్వహించాలని, ప్రతి కౌంటర్ కు కూలర్, తాగునీరు, మజ్జిగ వంటివి ఏర్పాట్లు చేయాలని, ఏర్పాట్ల విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని ఆర్డిఓ రవి, స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్ లను ఆదేశించారు. పోలింగ్ సిబ్బంది సకాలంలో పంపిణీ కేంద్రానికి హాజరై పోలింగ్ సామాగ్రితో వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు వెళ్లే విధంగా అవసరమైన వాహనాలు అన్ని ఏర్పాట్లను చూడాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంట నల్గొండ ఆర్డిఓ రవి, తహసిల్దార్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# దామరచర్లలో ఘనంగా బోనాలు

## ప్రత్యేక ఆకర్షణగా గోల్కొండ బోనాల పావని ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బిఎల్ఆర్ కుటుంబసభ్యులు



మిర్యాలగూడ, మే 26, ( ప్రజా జ్యోతి ): మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని దామరచర్ల మండల కేంద్రంలో శనివారం బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా హైదరాబాదులోని గోల్కొండ బోనాల పండుగలో మొదటి బోనం ఎత్తే పావని ముఖ్యఅతిథిగా హాజరై పాల్గొన్నారు. వారం రోజుల పాటు జరిగే ముత్యాలమ్మ తల్లి జాతర సందర్భంగా శనివారం గ్రామస్తులు అమ్మవారికి బోనాలు సమర్పించారు. ప్రతి ఏటా ఆనవాయితీగా నిర్వహించే జాతర కార్యక్రమంలో తమ కోరికలు నెరవేర్చిన అమ్మవారికి బోనాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తుంది. గ్రామంలోని ప్రధాన వీధుల వెంట బోనాలు ఎత్తుకొని పెద్ద ఎత్తున మహిళా భక్తులు తరలిరాగా మొదటి బోనం ఎత్తిన పావని వారి ముందు నాట్యం చేస్తూ ప్రధాన వీధుల్లో ప్రదర్శనగా నిర్వహించారు. అనంతరం ముత్యాలమ్మ దేవాలయంలో బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆద్యంతం ఆధ్యాత్మిక శోభతో జరిగిన ఈ వేడుకలకు స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి భార్య మాధవి, కుమారుడు సాయి ప్రసన్న రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ వారిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బంటు కిరణ్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గాలం వెంకన్న యాదవ్,మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కందుల నరసింహారెడ్డి,కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రచార జోరు

## రాఘవాపురం స్టేజీలో లో ఊపందుకున్నా కాంగ్రెస్ ప్రచారం

మోతె మే 25 ( ప్రజాజ్యోతి ): నల్గొండ ఖమ్మం వరంగల్ పట్టభద్రుల నియోజక వర్గ కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు కోసం శనివారం మండల కేంద్రంలోని రాఘవాపురం స్టేజి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఇంటింటి విస్తృత ప్రచారం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఓటర్ లిస్ట్ ప్రకారం పట్టబద్రుల ఓట్లు కలిగిన ఇళ్ల వద్దకు వెళ్లి తీన్మార్ మల్లన్నకు 2వ సీరియల్ నెంబర్లో (1)మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించగలరని కోరారు.కాంగ్రెస్ అమలు చేస్తున్న 6 గ్యారంటీ పథకాలు,ఆగస్టు నాటికి రైతుల కోసం రెండు లక్షల రుణమాఫీ, అందజేయటం జరుగు తుంది అన్నారు. రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేసేందుకు దేశ ప్రజలు కృత నిశ్చయంతో ఉన్నారని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ అక్రమాలపై తన మీడియా ద్వారా పోరాటం చేసిన ఏకైక వ్యక్తి తీన్మార్ మల్లన్న అని ఉద్యోగుల, నిరుద్యోగుల సమస్యలు పరిష్కారం కావాలంటే పెద్దల సభలో ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్నదే విజయం కావాలని అందుకు పట్టభద్రులు అత్యధిక మెజారిటీతోఎమ్మెల్సీగా తీన్మార్ మల్లన్న గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి, మోతె మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పులి ఈదయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ సమైక్యత క్యాంపులో ప్రతిభ కనబరిచిన ఆలేరు ఎన్సిసి విద్యార్థులు

## అవార్డులు అందుకున్న ఎన్సిసి క్యాడేట్లతో ప్రధానోపాధ్యాయులు శ్యామసుందరి, ఎన్సిసి అధికారి దూడల వెంకటేష్.





ఆలేరు, మే 25, (ప్రజాజ్యోతి): ఈనెల 14వ తేదీ నుండి 12 రోజులపాటు హైదరాబాద్ మేడ్చల్ సిఎంఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంపు 'ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్' జాతీయ క్యాంపులో పాల్గొని సర్టిఫికెట్లు పొందిన ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎన్సిసి విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్యామసుందరి, ఎన్సిసి అధికారి దూడల వెంకటేష్ లు అభినందించారు. శనివారం ఆలేరు పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ స్కూల్ ఆవరణలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్న ప్రధానోపాధ్యాయులు శ్యామసుందరి మాట్లాడుతూ ఎన్సీసీ లో శారీరక దృఢత్వం కోసమే కాక మానసిక వికాసానికి తోడ్పడే విధంగా శిబిరాలు ఉండడం విద్యార్థులకు భావి జీవితంలో ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ఈ జాతీయ క్యాంపు 'ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్' ద్వారా విద్యార్థులు వివిధ రాష్ట్రాలకు చెందిన విద్యార్థులను కలుసుకొని, వారి వారి సంస్కృతులు తెలుసుకోవడం తద్వారా జాతీయ సమైక్యతకు తోడ్పడతారని అన్నారు. ఈ జాతీయ క్యాంపులో సర్టిఫికెట్లు పొందడం విద్యార్థులకు ఎంతో ఉపయుక్తమని అవి సాధించడం వల్ల భవిష్యత్తు చదువుకు తోడ్పడతాయని అన్నారు. సర్టిఫికెట్లు పొందిన మంతపురి జయశ్రీ, కోనపురం వైష్ణవి, కొరుటూరు వైష్ణవిలకు పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారు.



# అకారణంగా దాడి చేసిన వారిపై చర్య కోరుతూ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

రాజాపేట, మే 25 (ప్రజా జ్యోతి) రాజపేట మండలం కొత్తజాల గ్రామానికి చెందిన బొమ్మ కంటి కిష్టయ్య, అతని కుటుంబ సభ్యులపై ఆ కారణంగా దాడి చేసి, దుర్భాషలాడి గాయపరిచిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ రాజపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు బాధితులు తెలిపారు. శనివారం వారు వివరాలు చెబుతూ తన తండ్రి యాదయ్య వ్యవసాయ భావి వద్దకు వెళుతున్న సమయంలో రమేష్ సింగ్ అనే వ్యక్తి ఆ కారణంగా తిట్టాడని తిరిగి గ్రామంలోకి వచ్చి తన షాప్ వద్ద రమేష్ సింగ్, ధనరాజ్ సింగ్, విశాల్ సింగ్, తుల్జా భాయ్, మహేశ్వరి అనే వ్యక్తులు తీవ్రంగా ఆగ్రహించి కర్రతో దాడి చేశారని తెలిపారు. అడ్డువచ్చిన తన భార్య లావణ్య, తండ్రి యాదయ్యల ను ఇష్టం వచ్చినట్లుగా బూతులు తిట్టారని ఫిర్యాదు చేశారు. రక్తం వచ్చేట్లుగా గాయపరిచి రాయి కర్రలతో దాడి చేశారని ఫిర్యాదుల పేర్కొన్నారు. ఈ విషయంపై విచారణ జరిపి చర్యలు తీసుకొనున్నట్లు ఎస్సై సుధాకర్ రెడ్డి చెప్పారు. వైద్య పరీక్షల నిమిత్తం కిష్టయ్య లావణ్యలను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# బెల్లం.. పట్టిక పట్టివేత

## రెండు వాహనాల స్వాధీనం ఐదుగురు పై కేసు నమోదులి

కోదాడ టౌన్ మే 25 ( ప్రజా జ్యోతి): తీగ లాగితే డొంకంతా కదిలినట్లు.. ద్విచక్ర వాహనంపై తరలిస్తున్న నాటు సారాను.. ద్విచక్ర వాహనాన్ని పట్టుకోవడం.. అతడిచ్చిన సమాచారం మేరకు దాడులు నిర్వహిస్తే కళ్ళు చెదిరే బెల్లం, ఆలం పట్టుబడింది. ఈ రెండింటిని తరలిస్తున్న రెండు వాహనాలతో పాటు ఒక బైకును కూడా ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఐదుగురు పై కేసు కూడా నమోదు చేశారు. వివరాల్లోకి వెళితే..నల్లగొండ జిల్లా కోదాడ ఔట్స్కిట్స్ లో పక్కా సమాచారం మేరకు దాడులు నిర్వహించడంతో 900 కేజీలబెల్లం,600 కేజీల స్పటిక పట్టుబడింది. ఎనిమిది లక్షల విలువ చేసే వాహనాలతో పాటు లక్ష 25 వేల బెల్లంస్పటికను పట్టుకొని కేసు నమోదు చేశారు. సీఐ సీఏ శంకర్, ఎస్సైలు రామకృష్ణ, యాదయ్య, గోవర్ధన్ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు. దాడిని విజయవంతం చేసినందుకు నల్గొండ డిసి డిపిఓ లక్ష్మీ సిబ్బందిని అభినందించారు.



# కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు
# మొదటి,ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి

**గాళ్ రెడ్డి,హర్ష వర్ధన్ రెడ్డి**
**పిఆర్టీయు వ్యవస్థాపక అధ్యక్షులు**



భువనగిరి,మే 25 (ప్రజాజ్యోతి): టిపిసిసి అధికార ప్రతినిధి ఉమ్మడి నల్గొండ – వరంగల్ ఖమ్మం జిల్లాల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల ప్రచారాన్ని ముగించు కొని యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక ఎస్.వి హెూటల్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన మీడియా సమావేశంలో పాల్గొన్న పి ఆర్ టీ యు వ్యవస్థాపకులు గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం మేరకు తెలంగాణ,రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత ప్రభుత్వం 10 సంవత్సరాల పాలనలో ప్రజల సమస్యలపై ప్రశ్నించిన ధైర్య సాహసుడైన తీన్మార్ మల్లన్నను కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ,అభ్యర్థి ఎంపిక చేయడం జరిగిందని ఉమ్మడి నల్లగొండ వరంగల్ ఖమ్మం ప్రాంత పట్టబద్రు లందరు మొదటి ప్రాధాన్యత ఇచ్చి గెలిపించాలని అన్నారు అదే విధంగా,వ్యక్తిగతంగా మరియు టీవీ,ఛానల్ ద్వారా ప్రజల పక్షాన నిరుద్యోగుల పక్షాన ఉద్యోగుల,పక్షాన నిలబడిన వ్యక్తి,ప్రజా సమస్యలు తీర్చిన తీన్మార్ మల్లన్న అని కొనియాడారు.అలాగే గత 10 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో,ప్రభుత్వ ఉద్యోగులకు పూర్తి వేతనం చెల్లించకుండా,సగం జీతాలు మాత్రమే ఇచ్చి ఇబ్బందులు పెడుతున్న,సమయంలో వారి పూర్తి,జీతాల కోసం ప్రతిక్షణం ప్రశ్నించిన వ్యక్తి మల్లన్న ఈ విధంగా అనేక సమస్యలపై ప్రశ్నించే,గొంతుకై ముందుకు వస్తున్నాడని పట్టభద్రులందరు ఆలోచించి తీన్మార్ మల్లన్న గెలుపు కోసం 1వ ప్రాధాన్యత ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.అలాగే భువనగిరి మున్సిపాలిటీ చైర్మన్ పోతం శెట్టి వెంకటేష్ మాట్లాడుతూ విద్యార్థుల కోసం ప్రభుత్వ ఉద్యోగుల కోసం తపన పడే మేధావి గత ప్రభుత్వాలను ప్రశ్నించి జైలు కి వెళ్లిన తీన్మార్ మల్లన్న ను మేధావులు విద్యావంతులు ప్రభుత్వ ప్రయివేట్ రంగాలలో పని చేసే పట్టభద్రులందరు 1వ ప్రాధాన్యత ఓట్లు వేసి భారీ మెజారిటీ తో గెలిపించి శాసన మండలికి పంపించాలని కోరారు.

## ఎమ్మెల్సీ అభ్యర్దిగా తీన్మార్ మల్లన్నను గెలిపించండి

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఫీయొద్దీన్ ఘోరి**



భువనగిరి,మే 25 (ప్రజాజ్యోతి): 27వ తేదీన జరిగే శాసన మండలి,ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరచి న అభ్యర్థి తీన్మార్ మల్లన్న కు మొదటి 1వ ప్రాధాన్యత ఓట్లు వేసి భారీ మెజారిటీ తో గెలిపిం చాలని కోరిన మైనారిటీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఫీయొద్దీన్ ఘోరి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,విద్యావంతుడు సమాజం లో మీడియా రంగం లో మంచి పేరు సంపాదిం చుకొని పేద విద్యార్థులకు అండగా నిలబడుతూ వారి సమస్యలను తీరుస్తున్న తీన్మార్ మల్లన్న అని కొని యాడారు.అదే విధంగా ప్రభుత్వం తో మాట్లాడి నిరుద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చే విధంగా కృషి చేస్తాడని అన్నారు. అలాగే ప్రభుత్వ,ప్రయివేట్ ఉపాధ్యా యులు,ఉద్యోగులు ఇతర రంగాలలో పని చేసే పట్ట భద్రులు ఆలోచించి 1వ ప్రాధాన్యత ఓట్లు వేసి గెలిపించాలని పట్ట భద్రులను కోరారు.



## ప్రజల గొంతుగా మల్లన్నను గెలిపించాలి

భూదాన్ పోచంపల్లి, మే 25 (ప్రజాజ్యోతి): జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రజల గొంతుగా ప్రశ్నించే గొంతు తీన్మార్ మల్లనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అన్ రెడ్డి జగన్ రెడ్డి, కాసుల అంజయ్య, చింతల శ్రీశైలం అన్నారు. భూదాన్ పోచంపల్లి మండలంలో సోమవారం జరగబోయే పట్టభద్రుల ఎన్నికల ప్రచారం ముగింపులో భాగంగా కాంగ్రెస్ సమావేశ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ బలపర్చిన మల్లన్నకు పట్టభద్రులు పట్టం కట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు సామ మధుసూదన్ రెడ్డి, కళ్లెం రాఘవరెడ్డి ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తడక వెంకటేశ్వర్లు పిఎసిఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి తోట శ్రీనివాస్, గోరంటి శ్రీనివాస్ రెడ్డి, మలిపెద్ది అమ్రేష్ రెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షులు ముక్తాల రమేష్ గౌడ్, ఓబిసి కోఆర్డినేటర్ ప్రభాకర్ కార్యవర్గ సభ్యులు, మండల వెంకటేష్, ఎలక రాజు వెంకటయ్య, మాజీ సర్పంచ్ చిన్న లచ్చి లింగస్వామి, నాయకులు, కంటే లింగస్వామి, తొట బాబు, బందెల ఆనంద్, సుర్వి వెంకటేశం, రవి ,గణేష్, వంగేటి జంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిని గెలిపించండి



నార్కట్ పల్లి మే 25( ప్రజా జ్యోతి) ఎమ్మెల్సీ అభ్యర్థి బిజెపి బలపరిచిన గుజ్జుల ప్రేమేందర్ రెడ్డికి మద్దతుగా ప్రచారంలో భాగంగా నార్కట్పల్లి విచ్చేసిన జాతీయ బిజెపి ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ ను బిజెపి పార్టీ శ్రేణులు స్థానిక వివేరా హెూటల్లో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిని శాసనమండలికి పంపించవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని అతన్ని పంపిస్తే శాసనమండలిలో నిరుద్యోగుల పక్షాన, ఉద్యోగుల పక్షాన ప్రశ్నించే గొంతుగా ఉంటారని ఎన్నిక చారిత్రాత్మకంగా ఉండబోతుందని ఆయన తెలిపారు. మే 27వ తేదీన ఎన్నికలలో పోలింగ్లో ప్రతి గ్రాడ్యుయేట్ ఓటర్ విధిగా మొదటి ప్రాధాన్యత ఓటును గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి పై క్రమ సంఖ్య ఒకటి అని వేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబిసి ఉపాధ్యక్షులు మునుకుంట్ల గణేష్, జిల్లా నాయకులు నడింపల్లి శ్రవణ్ కుమార్, మేడబోయిన శ్రీనివాస్, పాల్వాయి భాస్కరరావు, శివరాం, కొరివి శంకర్, నవీన్ రెడ్డి, తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

## లారీ ఢీకొని వ్యక్తి దుర్మరణం

తిరుమలగిరి మే 25 (ప్రజా జ్యోతి) : కర్రల లోడుతో వస్తున్న లారీ శనివారం సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో తొండ గ్రామ సమీపంలోని కంకర మిల్లు వద్ద , ఆటోను ఢీకొట్టడంతో అమీర్(17) అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు స్వస్థలం తిరుమలగిరి. బంధువులతో ఆటోలో వస్తుండగా డ్రైవర్ పక్కన కూర్చుండడంతో లారీ ఢీ కొట్టి అతన్ని రోడ్డు వెంబడి గుంజుక వెళ్లడం జరిగింది. డ్రైవరు పరారీలో ఉన్నాడు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## పల్లె ప్రకృతి వనం వైకుంఠధామలను పరిశీలించిన తాసిల్దార్ హేమమాలిని

నడిగూడెం , మే 25 ,ప్రజా జ్యోతి::మండల పరిధిలోని రామాపురం గ్రామంలో గల పల్లె ప్రకృతి వనం వైకుంఠధామాన్ని శనివారం రోజున తాసిల్దార్ హేమమాలిని సందర్శించారు. సిబ్బంది ద్వారా వివరాలు అడిగి తెలుసుకున్నారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వైకుంఠధామాలలో చెట్లు నాటాలని సూచించారు. రత్నవరం గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. రత్నవరం గ్రామంలో నిర్మిస్తున్న డ్రైనేజీ కాలువను పరిశీలించి పూర్తి చేయాలని, పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎండిఓ ఇమామ్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ గోపాలకృష్ణ, పంచాయతీ సెక్రెటరీలు పాల్గొన్నారు.



# పట్టబద్రుల ఉప ఎన్నిక బ్యాలెట్ బాక్సులను భద్రపరిచేందుకు స్ట్రాంగ్ రూమ్‌లలో అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలి

**జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన**





నల్లగొండ మే 25(ప్రజాజ్యోతి): ప్రతినిధి :వరంగల్ -ఖమ్మం- నల్గొండ శాసనమండలి పట్టబద్రుల ఉప ఎన్నిక బ్యాలెట్ బాక్సులను భద్రపరిచేందుకు స్ట్రాంగ్ రూమ్ లలో అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన ఆదేశించారు. అలాగే ఎం ఎల్ సి ఓట్ల లెక్కింపు అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందే సిద్ధం చేయాలని అధికారులు ఆదేశించారు. శనివారం ఆమె అనిశెట్టి దుప్పలపల్లి వద్ద ఉన్న గోదాంలో ఏర్పాటు చేయనున్న ఎమ్మెల్సీ ఎన్నికల స్ట్రాంగ్ రూములను తనిఖీ చేశారు. ఈనెల 27న శాసనమండలి పట్టబద్రుల ఉప ఎన్నికల పోలింగ్ జరగనున్న దృష్ట్యా పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్స్ లను స్ట్రాంగ్ రూమ్ లలో భద్రపరిచేందుకు ఏర్పాట్ల విషయమై జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో కలిసి స్ట్రాంగ్ రూములను తనిఖీ చేశారు. బ్యాలెట్ బాక్స్ లను భద్రపరిచే స్ట్రాంగ్ రూంలో బ్యాలెట్ బాక్స్ లతోపాటు, పోస్టల్ బ్యాలెట్ బాక్సులు, అలాగే స్టాచుటరి మెటీరియల్ సైతం స్ట్రాంగ్ రూములలో భద్రపరిచేందుకు వేర్వేరుగా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఎన్నికలు జరగనున్న 12 జిల్లాల నుండి వచ్చే బ్యాలెట్ బాక్స్ లను స్ట్రాంగ్ రూమ్ లలో భద్రపరిచేందుకు వాహనాలు వచ్చేందుకు ప్రత్యేక దారి ఏర్పాటు చేయాలని అన్నారు. కౌంటింగ్ సందర్భంగ బారికేడింగ్ తో పాటు ,కూలర్లు, తాగునీరు, టెంట్లు ఇతర సౌకర్యాలను ఏర్పాటు చేయాలన్నారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, డి ఆర్ డి ఓ నాగిరెడ్డి, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాస్, పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భూమన్న, డిఎస్పి శివశంకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.



# వరంగల్- ఖమ్మం -నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికలో ఓటర్లు ఓటు ఇలా వేయండి


నల్లగొండ మే 25(ప్రజాజ్యోతి) వరంగల్- ఖమ్మం-నల్గొండ శాసన మండలి పట్టభద్రుల ఉప ఎన్నిక సందర్భంగా ఓటర్లు ఓటు వేసే సందర్భంగా చేయదగినవి, చేయకూడని అంశాలపై జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, వరంగల్ -ఖమ్మం -నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికల రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన వివరంగా తెలియజేశారు.

– ఓటర్లు వారు ఓటు వేసే అభ్యర్థికి ఎదురుగా బ్యాలెట్ పేపర్ తో పాటు ఎన్నికల సంఘం ద్వారా సరఫరా చేయబడిన వాయిలెట్ స్కెచ్ పెన్ ను మాత్రమే ఉపయోగించాలి

– ఓటరు ఓటు వేసేందుకు ఎంచుకున్న అభ్యర్థికి ఎదురుగా 1, లేదా 2,లేదా 3, 4 ప్రాధాన్యత క్రమంలో మాత్రమే అంకెల రూపంలో పేర్కొనాల్సి

– మొదటి ప్రాధాన్యత ఓటు కింద 1 వ అంకెను, ఒక అభ్యర్థి కి ఎదురుగా ఉన్న స్థలంలో మాత్రమే మార్కు చేయవలసి ఉంటుందని, ఎంతమంది అభ్యర్థులు పోటీలో ఉన్నప్పటికీ, బ్యాలెట్ పేపర్ లో పోటీలో ఉన్న అభ్యర్థుల పేర్లకు ఎదురుగా 1,2,3, వంటి అంకెల రూపంలో మాత్రమే ప్రాధాన్యత క్రమంలో ఓటు వేయాలి

– ఓటర్లు ఓటు వేసేటప్పుడు పోటీలో ఉన్న అభ్యర్థులకు ఎదురుగా భారతీయ సంఖ్యలైన 1,2,3, మార్క్ చేయాలి




ఓటర్లు ఓటు వేసేటప్పుడు చేయకూడని అంశాలు

– బ్యాలెట్ పేపర్ పై ఇద్దరు అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు 1 వ సంఖ్య ఇవ్వకూడదు

– బ్యాలెట్ పేపర్ పై సంతకం చేయడం, లేదా ఇనిషియల్ వేయటం, పేరు, అక్షరాలు వంటివి రాయకూడదు .

– ఓటరు బ్యాలెట్ పేపర్ పై 1,2,3,4,5 సంఖ్యల రూపంలో మాత్రమే ప్రాధాన్యతను ఇవ్వాలని,

– ఓటరు బ్యాలెట్ పేపర్ పై పదాల రూపంలో, వన్, టూ, త్రీ అని ప్రాధాన్యత రాయకూడదు

– అలాగే బ్యాలెట్ పేపర్ పై రైట్ మార్క్ టిక్ చేయడం లేదా ఇంటు మార్కు పెట్టడం వంటివి సైతం చేయకూడదు

– ఒకే అభ్యర్థికి రెండు ప్రాధాన్యతలు ఇవ్వకూడదు.



ఉదాహరణకు ఒకే అభ్యర్థికి 1,2 సంఖ్యలు వేయకూడదు .

– బ్యాలెట్ పేపర్ పై అభ్యర్థికి కేటాయించిన స్థలంలో మాత్రమే 1,2,3, అంకెలు వేయాలి. అనుమానాస్పదంగా ఇద్దరు వ్యక్తులకు వర్తించేలా నంబర్ మార్కు చేయకూడదు.



## విత్తనాల, ఎరువుల దుకాణాల్లో తనిఖీ చేసిన విత్తన విజిలెన్స్, వ్యవసాయ అధికారులు

**తనిఖీ చేస్తున్న విత్తన విజిలెన్స్ అధికారులు**

ఆలేరు, మే 25, (ప్రజాజ్యోతి): ఆలేరు పట్టణంలోని పలు విత్తన ఎరువుల కేంద్రాలపై ఉమ్మడి నల్లగొండ కు చెందిన ప్రత్యేక అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. శనివారం ఆలేరు పట్టణాలకు చెందిన శ్రీ లక్ష్మీ నరసింహ,మన గ్రోమోర్ విత్తనాల, ఎరువుల దుకాణాలలో ఉమ్మడి నల్లగొండ విత్తన విజిలెన్స్ అధికారులు గౌస్,రాంబాబు, ఆలేరు మండల వ్యసాయాధికారి దీప్తితో కలిసి దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. విత్తనాల స్టాక్ రిజిష్టర్లు,విత్తన ప్యాకెట్ల పై వివరాలను పరిశీలించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. విత్తనాలను తప్పకుండా ఎంఆర్పి ధర మేరకు మాత్రమే అమ్మాలని అంతకు ఎక్కువగా అమ్మితే చర్యలు తీసుకుంటామని, రైతులు విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తప్పకుండా విత్తనాల ప్యాకెట్ పై వివరాలను సరిచూసుకోవాలని, విత్తనాలు కొనుగోలు చేశాక బిల్లు రశీదు తప్పకుండా తీసుకోవాలని, విత్తనాల ప్యాకెట్లను, బిల్లు రశీదులను పంటకాలం పూర్తయ్యేవరకూ జాగ్రత్తగా భద్రపరచుకోవాలని అన్నారు. ఈ తనిఖీల్లో ఏఈఓ శివకుమార్, ఎరువుల దుకాణాల నిర్వాహకులు రాజేశ్వర్,సురేష్ లు పాల్గొన్నారు.

## నూతన మంచినీటి వాటర్ ట్యాంక్ ప్రారంభించిన : కీసర సంతోష్ రెడ్డి

మోతె మే 25( ప్రజా జ్యోతి ): మండల పరిధిలో సిరికొండ గ్రామంలోని ఎస్సీ కాలనీలో తాగునీటి కోసమే ట్యాంక్ నిర్మాణం నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ నియోజకవర్గ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ఎస్డిఎఫ్ నిధుల నుండి మూడు లక్షల రూపాయలు మంజూరు చేశారు. ఆ నిధుల నుండి పైప్ లైన్ మరియు వాటర్ ట్యాంక్ నిర్మించారు. సోమవారం నాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా సంతోష్ రెడ్డి మాట్లాడుతూ ఎస్సీ కాలనీ మంచినీటి సమస్య నేటి నుండి శాశ్వతంగా పరిష్కారం అయిందని అన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కో ఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు నందిగామ కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు కుప్పరాజు సతీష్ బాబు, మాజీ సర్పంచ్లు ఎంపీటీసీలు, మాజీ వార్డ్ మెంబర్లు, నాయకులు, కార్యకర్తలు, గ్రామ మహిళలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

**డీలర్ షిప్ రద్దు.**

**ఎస్సై అజయ్ కుమార్.**

**వ్యవసాయ అధికారి రాజగోపాల్.**

నడిగూడెం , మే 25, ప్రజా జ్యోతి: వానాకాలం సీజన్ ఆరంభమైన నేపథ్యంలో ఫెర్టిలైజర్ షాప్ యజమానులు రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని అవగాహన సమావేశం నిర్వహించారు. శనివారం వ్యవసాయ కార్యాలయంలో ఫెర్టిలైజర్ డీలర్స్ సమావేశంలో నకిలీ విత్తనాలు అమ్మినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, డీలర్ షిప్ రద్దు చేస్తామని సూచించారు. డీలర్లు విత్తనాలు



అమ్మేటప్పుడు కచ్చితంగా రిజిస్టర్ నమోదు చేయాలని, రిజిస్టర్లో కచ్చితంగా తేదీ, రైతు పేరు, తండ్రి పేరు, మొబైల్ నెంబరు, గ్రామము, విత్తన కంపెనీ పేరు, పంట పేరు, లాట్ నెంబర్ ,ఇన్వైస్ బిల్లు నేటినుండి వివరాలు నమోదు చేయాలని డీలర్లకు సూచించారు. డీలర్లు ఎవరైనా సరే లూజు విత్తనాలు అమ్మినట్లయితే తీవ్రమైన చర్యలు ఉంటాయని, రిజిస్టర్ లో నమోదు చేయకుండా విత్తనాలు అమ్మినట్లయితే లైసెన్స్ రద్దు చేస్తామని అన్నారు. గ్రామాలలో ఎవరైనా రాత్రి వేళలో లూజ్ విత్తనాలు అమ్మినట్లయితే పోలీస్, వ్యవసాయ శాఖ కు తెలుపవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో విత్తనాల డీలర్లు పాల్గొన్నారు

## మన గ్రోమోర్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు




తిరుమలగిరి మే 25 (ప్రజా జ్యోతి) : తిరుమలగిరి మండల పరిధిలోని తొండ గ్రామంలో మన గ్రోమోర్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెటింగ్ మేనేజర్ తిరుపతి రెడ్డి

మాట్లాడుతూ పంటలకు ఆశించే చీడపీడల నివారణకు సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించడంతో తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించవచ్చు అని అన్నారు.నాణ్యమైన విత్తనాలు, పురుగుమందులు, ఎరువులు మన గ్రోమోర్ కేంద్రంలో అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మన గ్రోమోర్ సెంటర్ మేనేజర్ నాగయ్య, ఫీల్డ్ ఆఫీసర్ రాజశేఖర్, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు

# ప్రశ్నించే దమ్మున్న వ్యక్తి మల్లన్న కే మా ఓటు

హాలియా,మే25(ప్రజా జ్యోతి) : నిరుద్యోగుల పక్షాన శాసనమండలిలో ప్రశ్నించే దమ్మున్న వ్యక్తి తీన్మార్ మల్లన్నకే మా ఓటు వేస్తామని నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎస్సీ సెల్ నాయకులు ప్రకటించారు. శనివారం హాలియా పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సమావేశం నిర్వహించి ఏకగ్రీవ తీర్మానం ప్రకటించారు.ఈ సందర్భంగా పలువురు ఎస్సీ సెల్ నాయకులు మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న ను పట్టభద్రుల ఎమ్మెల్సీగా అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు మేధావులు విశ్రాంత ఉద్యోగులు విద్యార్థి సంఘాలు ముందుకొచ్చి మద్దతు ప్రకటిస్తున్నారని తెలిపారు. నిరుద్యోగుల కోసం భవిష్యత్తు తరాల పిల్లల కోసం ప్రశ్నించినందుకు తీన్మార్ మల్లన్న ను కెసిఆర్ జైల్లో పెట్టి నానా ఇబ్బందులు గురిచేసిన మల్లన్న వెనకడుగు వేయలేదని చెప్పారు. సోమవారం జరగబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప



ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా సెక్రెటరీ అల్లంపల్లి జానయ్య, మూడో వార్డ్ కౌన్సిలర్ అన్నెపాక శ్రీనివాస్,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు నకిరేకంటి సైదులు మాదిగ ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జ్ రవికుమార్,బూడిద విజయ్,పోలే రవి,యడవల్లి రంజిత్,అనుముల అంజి, సింగారపు నగేష్,బూరుగు సైదులు, గార్లపాటి శేఖర్,బద్దేపాక విగ్నేష్, తక్కెళ్ళపల్లి రవి,మామిడి జానయ్య,యడవల్లి రాంబాబు, లింగాల ప్రభాకర్,పోలే మధుసూదన్,రావులపాటి సురేష్, కొండల్,నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# మన్నెం ప్రతాపరెడ్డి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

**మండల పార్టీ అధ్యక్షుడు భూత్కూరి వెంకటరెడ్డి**

నడిగూడెం, మే 25, (ప్రజా జ్యోతి: కరుడుగట్టిన కాంగ్రెస్ పార్టీ వాదిగా పార్టీ పట్ల నీతిగా నిబద్ధతగా క్రమశిక్షణగల నేతగా పార్టీ బలోపేతానికి ఆయన ఎంతో కృషి చేశారని మండల పార్టీ అధ్యక్షుడు బూత్కూరు వెంకటరెడ్డి అన్నారు శనివారం మండల కేంద్రంలో అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన గ్రామానికి చెందిన పార్టీ నాయకుడు ప్రతాప్ రెడ్డి మృదేహానికి పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు పార్టీ కోసం వారు చేసిన సేవలు మరవలేమన్నారు ఆయన సేవలను కొనియాడారు వారి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు గుండు శ్రీను సీనియర్ నాయకులు పందిరి వెంకటరెడ్డి ఉపాధ్యక్షుడు దున్న శ్రీను మండల కార్యదర్శి వేపూరి తిరుపతమ్మ సుధీర్ స్థానిక ఎంపిటిసి గుండు శ్రీను ఎలక రామిరెడ్డి గుండు మహేందర్ ఎలుగూరి నాగరాజు ఎలక వెంకటరెడ్డి కత్తి విజయ్ ఎలక శ్రీనివాసరెడ్డి మల్లేష్ యాదవ్ విజయ రామారావు నాగరాజు విజయ్ శ్రీకాంత్ వంశీ వెంకటనారాయణ పుల్లయ్య బిక్షం తదితరులు ఉన్నారు



# నకిలీ విత్తనాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి

**ఎ ఇ ఓ స్వప్న**
**అందుబాటులో సబ్సిడీ పై జీలుగ, జనుము విత్తనాలు**



మిర్యాలగూడ, మే 25, ( ప్రజా జ్యోతి ):నకిలీ విత్తనాలు కొని రైతులు మోసపోవద్దని వ్యవసాయ విస్తరణ అధికారిని స్వప్న అన్నారు.శనివారం మిర్యాలగూడ మండలంలోని ఈదులగూడ, రామ్ నగర్ బంధం లలో రైతులకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విత్తన కొనుగోలులో రైతులు మెలకువలు పాటించాలని, ప్రభుత్వం నిర్ధారించిన షాపులలో కొనుగోలు చేయాలని కోరారు. ఇతన బస్తాలపై ప్రభుత్వం ట్యాగ్ ఉన్నవాటిని కొనుగోలు చేయాలని కోరారు.వ్యవసాయ శాఖ కార్యాలయంలో సబ్సిడీపై బిపిటి,ఆర్ఎన్ఆర్,1010 రకం వరి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వీటితోపాటు రైతులు అధిక దిగుబడి సాధించేందుకు పచ్చి రొట్ట ఎరువులుగా ఉపయోగించే జీలుగ, జనపనార విత్తనాలు సబ్సిడీపై అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జీలుగ 30 కేజీల బ్యాగ్ 1116రూపాయలు, జనుము 40 కేజీల బ్యాగు 1448 రూపాయలకు లభిస్తుందనికావలసినవారు భూమి పట్టాదార్ పాస్ పుస్తకం జిరాక్స్,ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకొని వ్యవసాయ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం పాటుపడే ప్రభుత్వం తమదని అన్నారు. ప్రభుత్వం అందించే సబ్సిడీలను రైతులు వినియోగించు కోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బండి యాదగిరిరెడ్డి,చల్ల నాగమ్మ,వెంకన్న,రైతులు పాల్గొన్నారు.




# పట్టభద్రుల ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నను గెలిపించండి

**సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి**

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 25 (ప్రజాజ్యోతి):నల్గొండ,ఖమ్మం,వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థి తీన్మార్ మల్లన్న ను అధిక మెజార్టీతో గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పిలుపునిచ్చారు.శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నల్లగొండ, వరంగల్,ఖమ్మం ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గానికి జరగనున్న శాసనమండలి ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థికి పట్టభద్రులు పట్టం కట్టాలని అన్నారు.పార్లమెంట్ ఎన్నికలలో లౌకిక విలువలు, ప్రజాస్వామ్యం కోసం,ఇండియా బ్లాక్ భాగస్వామి అయిన కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తున్నామన్నారు.విద్యావంతులు,మేధావులు,ఉపాధ్యాయులు,ఉద్యోగులు,కార్మికులు,యువతి,యువకులు కాంగ్రెస్ అభ్యర్థికి ఓటేసి గెలిపించాలని మతోన్మాద బీజేపీని ఓడించాలని కోరారు.తీన్మార్ మల్లన్న గెలవడం ద్వారా యువతి,యువకుల కు ఉద్యోగ,ఉపాధి అవకాశాల పెరుగుతాయనిఅన్నారు.అవకాశవాద రాజకీయాలకు పాల్పడే వారిని ఓడించి నిరంతరం ప్రజా సమస్యలపై గల మెత్తె తీన్మార్ మల్లన్నను గెలిపించాలని ఓటర్లకు పిలుపునిచ్చారు.సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మది వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు,మట్టిపల్లి సైదులు,కోట గోపి,చెరుకు ఏకలక్ష్మి జిల్లా కమిటీ సభ్యులు ఎల్గూరి గోవింద్, జిల్లా పల్లి నరసింహారావు,వేల్పుల వెంకన్న, దండ వెంకటరెడ్డి,ధనియాకుల శ్రీకాంత్,వీరబోయిన రవి,మేకనబోయిన శేఖర్,కొప్పుల రజిత తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రిసిటీ బోర్డ్ లో పనిచేస్తున్న బిల్ కలెక్టర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి నల్ల వెంకటయ్య**

కొండ మల్లేపల్లి మే 24 ప్రజా జ్యోతి: ఎలక్ట్రిసిటీ బోర్డ్ డి ఈ విద్యాసాగర్ కి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని బిల్ కలెక్టర్లు అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి నల్ల వెంకటయ్య మాట్లాడుతూ ఎలక్ట్రిసిటీ బోర్డులో గత 25 సంవత్సరాలుగా బిల్లు కలెక్టర్ గా ప్రజలకు సేవలు అందిస్తు. చాలిచాలని వేతనాలతో వారి కుటుంబాలు గడవక ఇబ్బందులకు గురవుతున్నారని వారికి వెంటనే ప్రభుత్వం జీవో నెంబర్ 11 ప్రకారం కనీసం వేతనాలు అందించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈనెల 28న నల్లగొండ ఎస్.సికి వినతిపత్రం సమర్పిస్తున్నట్లు తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో సిఐటియు నాయకులు బిజిలి లింగయ్య, బిల్ కలెక్టర్ల సంఘం నాయకులు లక్ష్మయ్య, పర్వత రెడ్డి,బి వెంకటమ్మ,కలీం బాబా, ఎస్ నాగేష్,జై జగన్,ఎన్ ప్రవీణ్,వెంకటయ్య,దివ్యలక్ష్మి తదితరులు ఉన్నారు.





# ఏనుగు రాకేష్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

**జడ్పీటిసి మామిడి అనిత అంజయ్య**

పెన్ పహాడ్ ప్రతినిధి మే 25 (ప్రజా జ్యోతి): ఒక్కసారి కాంగ్రెస్ పార్టీ హామీలకు ప్రజలు మోసపోయారని, ఇప్పుడు ఈ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లోను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓటేస్తే మోసపోయి గోసపడతామని పెన్ పహాడ్ జడ్పీటిసి మామిడి అనిత అంజయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలో పత్రిక విలేకరులతో మాట్లాడుతూ ఉన్నంత విద్యావంతు డు అయినా బారాస అభ్యర్థి ఏనుగు రాకేష్ రెడ్డిని గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నేరచరిత్ర గల వాడని, బ్లాక్ మెయిల్ ,బూతులు తప్ప, ఆయన నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాడన్నారు. వరంగల్ -ఖమ్మం- నల్లగొండ- పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా జడ్పీటిసి మాట్లాడినారు. గత 10 సంవత్సరాలలో బారాస ప్రభుత్వ హయాంలో ఉమ్మడి జిల్లాలో జరిగిన అభివృద్ధి జరిగిందన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ గా రాకేష్ రెడ్డి ని గెలిపిస్తే ఒక్క రూపాయి జీతం తీసుకోకుండా పనిచేస్తాడని నిరుద్యోగులు పట్టభద్రుల సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తాడని విద్యావంతులు ప్రైవేటు ఉపాధ్యాయులు మేధావులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఏనుగు రాకేష్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని అనిత అంజయ్య కోరారు. కాంగ్రెస్ పార్టీ చెప్పే మాయమాటలకు మోసపోవద్దని బారాస అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటేసి గెలిపించాలన్నారు.

# వినియోగదారులకు నాణ్యమైన ధరలలో ప్లాట్లు అందించడమే ధ్యేయం

**శ్రీ అరుణోదయ ఇన్ఫ్రా గ్రూప్ ప్రాజెక్టు డైరెక్టర్ నరేష్ యాదవ్**

కొండ మల్లేపల్లి మే 25 ప్రజా జ్యోతి: శ్రీ అరుణోదయ ఇన్ఫ్రా గ్రూప్ ప్రాజెక్టు డైరెక్టర్ నరేష్ యాదవ్ ఆధ్వర్యంలో కొండమల్లెపల్లి పట్టణంలోని విష్ణు కంప్లెక్ నందు గల శుభమస్తు బ్యాంకెట్ హాల్ నందు మార్కెటింగ్ లీడర్స్ ,రియల్ ఎస్టేట్ చేసి వ్యక్తులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మేనేజింగ్ డైరెక్టర్ కేకే మాట్లాడుతూ రాబోయే రోజుల్లో నాగార్జున సాగర్ హైవే రియల్ ఎస్టేట్ వ్యాపార కేంద్రంగా మారబో తోంది అని చెప్పారు. వినియోగదారులకు నాణ్యమైన ధరలకు ప్లాట్ లు అందించడమే తమ సంస్థ ధ్యేయమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండమల్లెపల్లి ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారులు గుండెబోయిన శ్రీనివాస్ యాదవ్, పరమేష్, పాక రామకృష్ణ, మల్లేష్, మహేష్, లింగయ్య,ముత్యాలు,చిన్న, భరత్ కుమార్, అంజి నాయక్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.





## అన్ని దానాల కన్నా మహాదానం రక్తదానం

కోదాడ టౌన్ మే 25 ( ప్రజా జ్యోతి): కోదాడ,మే 25:అన్ని దానాల కన్నా గొప్పదనం రక్తదానం,రక్తదానం చేయండి మరి ఒకరికి ప్రాణదాతలుగా నిలబడండి అని ఎంబిఎం ట్రస్టు సభ్యులు అన్నారు.శనివారం కోదాడ ఉషా నర్సింగ్ హెూమ్ లో దాసరి శీను కొమరబండ వారికి అత్యవసరంగా ఓ పాజిటివ్ బ్లడ్ అవసరం అని డాక్టర్ చెప్పడంతో తెలుసుకున్న ఎంబిఎం గ్రూప్ సభ్యులైన కోదాడ లక్ష్మీపురం కు చెందిన సత్య టీవీ న్యూస్ రిపోర్టర్ షేక్ అబ్దుల్ రహి ముద్దిన్ వారికి బ్లడ్ ఇచ్చి ప్రాణదాతగా నిలిచారు.ఈ సందర్భంగా గ్రూపు సభ్యులు మాట్లాడుతూ ట్రస్ట్ ద్వారా ఇప్పటివరకు ఎంతోమందికి రక్తాన్ని అందించి ప్రాణదాతగా నిలుస్తున్నా మని తెలిపారు.రాబోయే రోజులలో ఈ ట్రస్టు ద్వారా ఎంతోమందికి రక్తం అందించడానికి సహకరిస్తున్న గ్రూపు సభ్యులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు.షేక్ అబ్దుల్ రహి ముద్దిన్ ఇప్పటివరకు ఎంబీఎం ట్రస్టు ద్వారా 22 సార్లు బ్లడ్ ఇవ్వడం జరిగిందని వారికి ఎంబిఎం ట్రస్టు సభ్యుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఇప్పటివరకు ఈ ట్రస్ట్ కు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ట్రస్టు తరఫున ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంబిఎం ట్రస్ట్ సభ్యులు మాతంగి సురేష్,మంద నాగేంద్రబాబు,దాసరి అఖిల్,ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపు కోరుతూ ప్రచారం

**బిఆర్ఎస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం**

**కోదాడ మాజీ ఎంపీపీ చింత. కవిత రాధారెడ్డి**



కోదాడ టౌన్ మే 25 ( ప్రజా జ్యోతి): నల్గొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాకేష్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ కోదాడ మాజీ ఎంపీపీ చింత. కవితా రాధారెడ్డి శనివారం మండల పరిధిలోని దొరకుంట, నల్లబండగూడెం,చిమిర్యాల గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు మోసపూరిత హామీలు ఇచ్చి ఏ ఒక్కటిని నెరవేర్చలేదు అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలు ఆటకేక్కాయని విమర్శించారు. ప్రశ్నించే గొంతుక బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాకేష్ రెడ్డిని ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టబద్రులు అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలకు మంచి జరిగిందన్నారు.హొ ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీకాంత్, గంటా. శ్రీనివాసరావు, రమేష్, వీరబాబు, కోటేశ్వరరావు, వెంకటరెడ్డి, విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు..

# నెంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు నడిపితే చర్యలు తప్పవు

**మైనర్లు వాహనాలు నడిపితే వారితోపాటు తల్లిదండ్రులకు కూడా మోటార్ వెహికల్ చట్టం ప్రకారం శిక్ష అర్హులు...**

**కొండ మల్లేపల్లి ఎస్ఐ రామ్మూర్తి**







కొండ మల్లేపల్లి మే 25 ప్రజా జ్యోతి: కొండమల్లేపల్లి మండల కేంద్రంలో కేంద్రంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి నెంబర్ ప్లేట్ లు లేని 18 వాహనాలపై కేసులు నమోదు చేసిన కొండమల్లేపల్లి ఎస్ఐ రామ్మూర్తి. జాతీయ రహదారిపై భారీ వాహనాలు నిలపరాదని, వాహనాలకు నంబర్ ప్లేట్లు లేకుండా నడిపితే కఠిన చర్యలు తప్పవని ప్రతి రోజూ స్పెషల్ డ్రైవ్ లు నిర్వహిస్తూ ట్రాఫిక్ నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపే వారిపై చర్యలు తీసుకోబడతాయని, పట్టణ కేంద్రంలోని స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించి ఈ రోజు 18 వాహనాల పైన కేసులు నమోదు చేసామని వారు తెలిపారు. చాలా మంది వాహనదారులు తమ వాహనాలకు నంబర్ ప్లేట్స్ లేకుండా వాహనాలపై ప్రయాణిస్తున్నారని అది చట్టరీత్యా నేరమని ఇకనైనా తమ వాహనాలకు నంబర్ ప్లేట్స్ ప్రభుత్వం నిర్దేశించిన విధంగా ఉండాలని లేని యెడల వారిపై చట్టరీత్యా చర్యలు ఉంటాయని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా తిరిగేవారిపై కఠినంగా వ్యవహరిస్తూ కేసులు నమోదు చేయబడుతాయని హెచ్చరించారు.మండల కేంద్రంలో మైనర్లు వాహనాలు నడిపితే ఎంవీ ఆక్ట్ రూల్స్ ప్రకారం తల్లిదండ్రుల పైన కూడా కేసు నమోదు చేయబడుతయని ఎస్ఐ రామ్మూర్తి తల్లిదండ్రులకు హెచ్చరించారు.

## ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్నను గెలిపించండి

**మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవన్న**





కొండమల్లేపల్లి మే 25 ప్రజా జ్యోతి: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ గా పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్న ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవన్న అన్నారు. శనివారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేవరకొండ నియోజకవర్గం లోని అన్ని వర్గాల పట్టభద్రులతో తీన్మార్ మల్లన్నకు అత్యధిక ఓట్లు వేయించే బాధ్యత మున్నూరు కాపు సంఘం నాయకులు తీసుకోవాలని సూచించారు .మున్నూరు కాపు సంఘం కార్పొరేషన్ ఏర్పాటు కోసం గత పది సంవత్సరాలుగా పోరాటం చేస్తే గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వం మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసిందన్నారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో మున్నూరు కాపు కులస్తులు ఎవరు నిలబడిన పార్టీలకు అతీతంగా మద్దతు తెలిపి వారి గెలుపుకు కృషి చేయాలన్నారు. గ్రామస్థాయి నుండి మున్నూరు కాపు సభ్యులను చైతన్యవంతం చేయాలని సూచించారు. గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు త్వరలో కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమానంతరం నియోజకవర్గ అధ్యక్షుడు కోట్ల జగదీష్ పటేల్ ఆధ్వర్యంలో జిల్లా, రాష్ట్ర నాయకులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వెంకట నరసయ్య వాసుదేవులు, నియోజకవర్గ అధ్యక్షులు కోట్ల జగదీష్ పటేల్, కొండమల్లేపల్లి అధ్యక్షుడు పెద్ద శెట్టి సుధాకర్, కోట్ల వెంకటేశ్వర్లు, వాసుదేవులు, గోపర్ల శ్రీను ,పన్నాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అన్ని దానాల కన్నా మహాదానం రక్తదానం



కోదాడ టౌన్ మే 25 ( ప్రజా జ్యోతి): కోదాడ,మే 25:అన్ని దానాల కన్నా గొప్పదనం రక్తదానం,రక్తదానం చేయండి మరి ఒకరికి ప్రాణదాతలుగా నిలబడండి అని ఎంబిఎం ట్రస్టు సభ్యులు అన్నారు.శనివారం కోదాడ ఉషా నర్సింగ్ హెూమ్ లో దాసరి శీను కొమరబండ వారికి అత్యవసరంగా ఓ పాజిటివ్ బ్లడ్ అవసరం అని డాక్టర్ చెప్పడంతో తెలుసుకున్న ఎంబిఎం గ్రూప్ సభ్యులైన కోదాడ లక్ష్మీపురం కు చెందిన సత్య టీవీ న్యూస్ రిపోర్టర్ షేక్ అబ్దుల్ రహి ముద్దిన్ వారికి బ్లడ్ ఇచ్చి ప్రాణదాతగా నిలిచారు.ఈ సందర్భంగా గ్రూపు సభ్యులు మాట్లాడుతూ ట్రస్ట్ ద్వారా ఇప్పటివరకు ఎంతోమందికి రక్తాన్ని అందించి ప్రాణదాతగా నిలుస్తున్నా మని తెలిపారు.రాబోయే రోజులలో ఈ ట్రస్టు ద్వారా ఎంతోమందికి రక్తం అందించడానికి సహకరిస్తున్న గ్రూపు సభ్యులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు.షేక్ అబ్దుల్ రహి ముద్దిన్ ఇప్పటివరకు ఎంబీఎం ట్రస్టు ద్వారా 22 సార్లు బ్లడ్ ఇవ్వడం జరిగిందని వారికి ఎంబిఎం ట్రస్టు సభ్యుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఇప్పటివరకు ఈ ట్రస్ట్ కు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ట్రస్టు తరఫున ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంబిఎం ట్రస్ట్ సభ్యులు మాతంగి సురేష్,మంద నాగేంద్రబాబు,దాసరి అఖిల్,ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్నను భారీ మెజారిటీతో గెలిపించాలి

**తెలంగాణ జన సమితి దేవరకొండ నియోజకవర్గం ఇంచార్జ్ కర్నెకంటి కిరణ్**

కొండ మల్లేపల్లి, మే25, ప్రజా జ్యోతి: కొండ మల్లేపల్లి పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ జన సమితి దేవరకొండ నియోజకవర్గం ఇంచార్జ్ కర్నెకంటి కిరణ్ మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్లగొండ పట్టభద్రుల ఉప ఎన్నికల సందర్భంగా నిరుద్యోగులకు ఉపాధి కల్పన భరోసా ఇచ్చిన, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన తీన్మార్ మల్లన్న గారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పట్ట భద్రులను కోరారు. తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో చట్టసభలకు పంపించడం ద్వారా ఒక ప్రశ్నించే గొంతుకను ముందుండి నడిపించిన వారవుతామని అన్నారు. ఒకానొక సమయంలో తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం పదేండ్ల నియంతృత్వ పాలనలో రాష్ట్ర ప్రజల హక్కులను కాల రాస్తుంటే తెలంగాణ రాష్ట్ర ప్రజల హక్కుల గురించి గత ప్రభుత్వంతో కొట్లాడిన వ్యక్తి తీన్మార్ మల్లన్న అంతేగాక గత పది ఏళ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగుల, ప్రభుత్వ ఉద్యోగుల పట్ల మరియు జీవో 46 ,317 జీవో బాధితుల పక్షాన నిరాహార దీక్షలు చేసి ప్రభుత్వంతో పోరాడే క్రమంలో ఎన్నో కేసులు పెట్టి ప్రభుత్వం జైల్లో బంధించిన భయపడకుండా ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుకై నిలబడ్డ వ్యక్తి తీన్మార్ మల్లన్న. తీన్మార్ మల్లన్న ఒక వ్యక్తిగా కాకుండా శక్తి లాగా గత ప్రభుత్వంలో జరిగిన ప్రభుత్వం యొక్క అవినీతిని దౌర్జన్యాలను ప్రజలకు కండ్ల గట్టినట్టు భావజాల వ్యాప్తిని చేశారని గుర్తు చేస్తూ ప్రతి ఒక్క పట్టభద్రులు వారి యొక్క విలువైన మొదటి ప్రాధాన్యత ఓటు తీన్మార్ మల్లన్న గారికి ఓటు వేసి అత్యంత భారీ మెజారిటీతో గెలిపించి కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలనను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, ఉదయ్ అంజి, శివ, సిద్ధూ, సతీష్ అనిల్ తదితరులు పాల్గొన్నారు

